بِسۡمِ اللّٰہِ الرَّحۡمٰنِ الرَّحِیۡمِ نَحۡمَدُہٗ وَنُصَلِّیۡ عَلٰی رَسُوۡلِہِ الۡکَرِیۡمِ وَعَلٰی عَبۡدِہِ الۡمَسِیۡحِ الۡمَوۡعُوۡد

وَلَقَدۡ نَصَرَکُمُ اللّٰہُ بِبَدۡرٍ وَّاَنۡتُمۡ اَذِلَّۃٌ (ఆలె ఇమ్రాన్:124)

సంపుటి 1

సంచిక 24

వారపత్రిక

# బదర్

ఖాదియాన్

The Weekly BADAR Qadian TELUGU

వార్షిక చందా 300/-రూ॥

సంపాదకులు: సయ్యద్ రసూల్ నియాజ్

ఉపసంపాదకులు: ముహమ్మద్ అక్బర్

www.akhbarbadrqadian.in

14 జుల్ ఖాయిదా 1437 హి.ఖ, 18 జహూర్ 1395, హి.శ, 18 ఆగస్టు 2016


## అహ్మదియ్యా వార్తలు

సయ్యిద్నా హజ్రత్ అమీరుల్ మూమినీన్ అయ్యదహు తాలా బినస్రిహిల్ అజీజ్ అల్లాహ్ తాలా దయతో క్షేమంగానే యున్నారు. అల్‌హందులిల్లాహ్.

జమాఅత్ సభ్యులు హుజూరె అన్వర్ ఆయురారోగ్యము, ఉన్నత ఆశయాల సాధన, ప్రత్యేక రక్షణ కొరకు దుఆలు కొనసాగించ గలరు. అల్లాహ్ తాలా అనుక్షణం హుజూర్ ను రక్షించుచు సహాయ, సహకారాము అందించుగాక! (ఆమీన్)

**పవిత్ర ఖుర్‌ఆన్ అనేక చోట్ల పరిపూర్ణమైన దైవభక్తిని ప్రవక్తల అనుసరణతో అనుసంధానం చేయడమైనదని తెల్పినది. ఎందుకనగా పరిపూర్ణమైన దైవభక్తి ఒక నూతన జీవితమునకు స్ఫూర్తి నిచ్చును. అల్లాహ్ యొక్క ప్రవక్తలను అనుసరిస్తు తమ బాహ్యా జీవితముపై మరణమును ఆవహింప జేసుకోనంత వరకు విముక్తి లభించదు.**

**ఉపదేశములు : హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం**

విముక్తి పొందుటకు మానవుడు అల్లాహ్ తాలాను పూర్తిగా విశ్వసించ వలెనని మేము ముందే తెల్పినాము. కేవలం విశ్వాసమే కాకుండా అతని ఆదేశాలను తూ:చ: తప్పకుండా ఆచరించుటకు ఎల్లవేళల సిద్ధముగా యుండవలెను. ఆపై అతని ప్రీతి ప్రదమైన మార్గములను అన్వేషించవలెను. ప్రపంచము ప్రారంభమైన నాటి నుండి ఈ రెండు అంశములు ప్రవక్తల ద్వారానే మనకు చేకూరుతున్నాయి. అలాంటి పరిస్థితులలో కేవలం మేము అల్లాహ్‌నే విశ్వసించెదము, అతని ప్రవక్తలను అనుసరించమని ప్రకటించు కున్నచో అట్టి వారికెలా విముక్తి లభిస్తుంది. ఓ అవివేకులారా! ఓ మూర్ఖులారా! ప్రవక్తలను అనుసరించకుండానే మీకు స్వచ్ఛమైన దైవ భక్తి ఎలా లభిస్తుంది?. ఒక వ్యక్తి పగటి వేళలను తిరస్కరిస్తు, దాని నుండి దూరంగా ఉంటూ, నాకు కేవలం సూర్యుడే చాలును. పగలుతో సంబంధం లేదనినచో అతనిని ఏమందురు?. వారి వలె వీరి పరిస్థితి యుండును. పగలు నుండి సూర్యుడు వేరుగా ఉండడు అనే సత్యం కూడ ఆ మూర్ఖులకు తెలియదు. ఎంతటి విచారకరం! వాస్తవానికి అల్లాహ్ తాలా ఉనికి అత్యంత గోప్యమైనది, ఎవరికి అంతుచిక్కనిది, అత్యంత శ్రేష్టమైనది, అతను స్వయంగా "తా తుద్రికుహుల్ అబ్‌సారు వ హువ యుద్రికుల్ అబ్‌సార్" (అల్‌అన్‌ఆమ్:104) లో పేర్కొన్నట్లు ఎవరి వివేకం కూడ అతనిని చేరుకోలేదు. అనగా మేధస్సు, దృష్టి అతని వరకు చేరుకోలేవు. కాని అతడు మాత్రమే వాటి చివరి దశ వరకు చేరుకొనును, వాటిపై ఆధిక్యము గలవాడు. అందుకే మనము అతని భక్తిని కేవలం వివేకంతోనే పొందలేము. ఎందుకనగా మానవుడు ఏ విధముగానైతే కల్పిత ప్రతిమల నుండి అనగా విగ్రహాలు, మానవ స్థూపాలు, సూర్యుడు, చంద్రుడు మొ॥న వాటి నుండి దూరం ఉండునో, అదే విధముగా మనస్సులో నెలువైన ప్రతిమల నుండి కూడ అనగా తమ ఆధ్యాత్మిక, శారీరక శక్తులపైనే విశ్వాసమును పెంచుకోవడం వంటి వాటి నుండి దూరం ఉండుటయే ఏకేశ్వరోపాసనం యొక్క వాస్తవికత. మరియు వాటి వలన ఉత్పన్నమగు కష్టాలను కొని తెచ్చుకోకుండా జాగ్రత్తలు పాటించాలి. ఈ విధానములో స్వీయ కృతములను వీడకుండా, ప్రవక్తలను అనుసరించకుండా సంపూర్ణ ఏకేశ్వరోపాసనం లభించదని బహిర్గతమవుతున్నది.

కాని ఏ వ్యక్తి అయిన తన ఏదేని శక్తి వలనే దైవభీతిని పొందినట్లు భావించినచో అతడు ఎలా దైవ భక్తుడు కాగలడు. అందువలనే పవిత్ర ఖుర్‌ఆన్ అనేక చోట్ల పరిపూర్ణమైన దైవభక్తిని ప్రవక్తల అనుసరణతో అనుసంధానం చేయడమైనదని తెల్పినది. ఎందుకనగా పరిపూర్ణమైన దైవభక్తి ఒక నూతన జీవితమునకు స్ఫూర్తి నిచ్చును. అల్లాహ్ యొక్క ప్రవక్తలను అనుసరిస్తు తమ బాహ్యా జీవితముపై మరణమును ఆవహింప జేసుకోనంత వరకు విముక్తి లభించదు. ఇదియే గాక ఆ మూర్ఖులు పవిత్ర ఖుర్‌ఆన్‌లో భిన్నాభిప్రాయాలు ఉన్నాయని తప్పక భావించు కొందురు. ఎందుకనగా ప్రవక్తలను అనుసరించనిచో ఏకేశ్వరోపాసనం, విముక్తి రెండు లభించవని ఒక ప్రక్క పవిత్ర ఖుర్‌ఆన్ అనేక చోట్ల ప్రస్తావించినను, మరో ప్రక్క కేవలం అల్లాహ్‌ను విశ్వసించినచో విముక్తి లభించునని ప్రస్తావించినది. వాస్తవానికి ఏకేశ్వరోపాసనం మరియు విముక్తులకు మూల కారకులు, వాటిని మానవులపై బహిర్గతము చేయువారు ప్రవక్తలు మాత్రమే. కావున వారి దృష్టిలో గల భిన్నా భిప్రాయాలను దైవ గ్రంథము వైపునకు సూచించడం సమంజసం కాదు.

నిజానికి ఆ మూర్ఖులు ఏకేశ్వరోపాసనం యొక్క వాస్తవమును గ్రహించక పోవడమే పెద్ద తప్పిదము. ఏకేశ్వరోపాసనం ఒక తేజస్సు. అభూత కల్పిత, అచంచల మనోవాంచిత అన్యారాధులను పూర్తిగా విస్మరించినప్పుడే అది లభిస్తుంది. మరియు అతని ఉనికిలోని అణువణువులో కలసిపోతుంది. అట్టి స్వభావముగల ఆ తేజస్సు అల్లాహ్ మరియు అతని ప్రవక్తలను అనుసరించకుండా కేవలం తమ శక్తుల ద్వారా ఎలా లభిస్తుంది. తమ వ్యక్తిత్వంపై మరణంను ఆవహింప జేసుకోవడమే మానవుని కర్తవ్యం. అంతేగాకా నేను అన్ని రకాల విద్యలలో ప్రావీణ్యం గల వాడిననే ఆలోచనలను వీడి, తాను ఒక మూర్ఖుడినని తనకు తాను భావించుకోనుచు అల్లాహ్ సన్నిధిలో దు:ఆలు చేస్తుండవలెను. అప్పుడే అల్లాహ్ నుండి దైవ భక్తి తేజస్సు అతనిపై అవతరించును, ఆ విధముగా అతనికి ఒక నూతన జీవితం లభించును.

చివరికి మేము ఈ విషయమును కూడ తెలుపుటను అనివార్యముగా భావిస్తున్నాము, అది ఏమనగా ఒకవేళ కొద్ది సమయం వరకు "అల్లాహ్" అను పదమునకు కేవలం దైవము అనే అర్థంనే సరైనదిగా భావించి, పవిత్ర ఖుర్‌ఆన్ తెల్పిన అర్థంను (అనగా పవిత్ర ఖుర్‌ఆన్‌ను పరిశీలించగా అల్లాహ్ పదమునకు పవిత్ర ఖుర్‌ఆన్‌ను మరియు హజ్రత్ ముహమ్మద్ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లంను అవతరింప జేసిన స్వభావికుడు. అనే అర్థం గలదు) వీడినను ఈ సూక్తి మన వ్యతిరేకులకు ఎలాంటి ప్రయోజనంను చేకూర్చదు. ఎందుకనగా కేవలం అల్లాహ్ తాలాను విశ్వసించినచో విముక్తి లభించునని ఈ సూక్తి యొక్క అర్థం కాదు, ఒక వ్యక్తి అల్లాహ్ యొక్క నామ వాచకము "అల్లాహ్" ను మరియు అతని సర్వ నామములన్నింటిని, అతని ఔనత్యమును విశ్వసించినప్పుడు అల్లాహ్ తాలా ఆ వ్యక్తిని వృధా కానివ్వడు అని ఈ సూక్తి యొక్క అర్థం. పైగా ఆ వ్యక్తిని ప్రోత్సహిస్తు ఇస్లాం బోధనలకు అనుగుణంగా నడిపించును. ఎందుకనగా ఒక సత్యం మరో సత్యంను అనుసరించుటలో సహాయం అందించును. కావున అల్లాహ్ తాలాపై స్వచ్ఛమైన విశ్వాసంను కల్గినవారు చివరికి అతనిని తప్పకుండ పొందెదరు.

(హఖీఖ తుల్ వహి, రూహాని ఖజాయిన్ సంపుటి 22, పుట 147-149)

**122 వ వార్షిక సభ ఖాదియాన్ (ప్రారంభించి 125 సంవత్సరములు) 26, 27, 28 డిశంబర్ 2016 తేదీలలో జరుగును. ఇన్షాఅల్లాహ్**

125 వ వార్షిక సభ ఖాదియాన్ కొరకు 26, 27, 28 డిశంబర్ 2015 శనివారము, ఆదివారము, సోమవారమును సయ్యిద్నా హజ్రత్ అమీరుల్ మూమినీన్ అయ్యదహుల్లాహు తాలా బినస్రిహిల్ అజీజ్ ఆమోదించిరి. కనుక ఇప్పటి నుండే జమాఅత్ సభ్యులు ఈ శుభకరమైన సభలో పాల్గొనుటకు సంకల్పించి దుఆలతో సన్నాహాలు మొదలుపెట్టగలరు. ఈ దైవ సభతో సంపూర్ణ రీతిలో ప్రయోజనము పొందు అనుగ్రహము అల్లాహ్ తఆలా మనందరికి కల్పించుగాక! ఈ సభ శుభప్రదము, విజయవంతమగుటకు సత్య స్వభావికులు మార్గదర్శనము పొందుటకు కారణమగుటకు ప్రార్థనలు కొనసాగించగలరు. జజాకుముల్లాహ్.

(నాజిర్ ఇస్లాహ్ వ ఇర్షాద్ మర్కజియ్య ఖాదియాన్)


జమీల్ అహ్మద్ నాసిర్, ప్రింటర్ పబ్లిషర్ గారు ఫజ్లె ఉమర్ ప్రింటింగ్ ప్రెస్ ఖాదియాన్‌లో ముద్రించి అఖ్బారె బదర్ ఖాదియాన్ కార్యాలయము నుండి ప్రచురించిరి. ప్రోప్రైటర్, నిగ్రాన్ బదర్ బోర్డ్ ఖాదియాన్

**మనందరికి తెలిసిన విషయం ఏమనగా ఈ రోజు మనము ఈద్ ఉల్ అజ్‌హా జరుపుకొనుచున్నాము. హజ్రత్ ఇబ్రాహీం మరియు హజ్రత్ ఇస్మాయిల్ అలైహిముస్సలాంల త్యాగాల అనుబంధము ఈ పండుగతో కలదు.**

**90 సంవత్సరముల వయస్సులో జన్మించిన ఒక్కగానొక్క కుమారున్ని బలి ఇవ్వడం కొరకు సిద్ధము చేయడమే ఈ త్యాగానికి కీర్తి ప్రతిష్టలను చేకూర్చినది. అంతేగాక తన భార్యను, కుమారున్ని నీరు, జనావాసం లేని ఒక అరణ్యంలో దైవాదేశంతో వదిలి రావడం జరిగినది. ఈ స్ఫూర్తియే తమ వారసుల త్యాగాన్ని ఉన్నత శిఖరానికి చేర్చినది.**

**"పరిశీలించదగిన విషయం ఏమనగా మన ప్రియతమ నాయకుడు, దైవాంశ సంభోదకుడు, అవతార పురుషుడు సల్లల్లాహు అలైహి వసల్లం హజ్రత్ ఇబ్రాహీం అలైహిస్సలాం స్వభావం, మరియు గుణగణాలతో జన్మించిరి.**

**హజ్రత్ ముహమ్మద్ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లంను కాల్చివేయుటకు, అంతం చేయుటకు ఏ యుద్ధాలనైతే తలపెట్టిరో ఆ యుద్ధాలే ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం విజయాలకు, అభివృద్ధికి దోహద పడినవి.**

**"సత్యము వచ్చినది, అసత్యము పారిపోయినది. అసత్యము పారిపోవలసినదే" అనే నినాదాలు చేస్తు, దానిని ప్రకటిస్తు ఒక్కొక్క విగ్రహాన్ని ముక్కలు ముక్కలు చేస్తు ఖానా కాబాను ప్రళయకాలం వరకు ఏకేశ్వర ఆరాధన కొరకు నిలయముగా మలిచిరి.**

**సయ్యదునా అమీరుల్ మొమినీన్ హజ్రత్ మిర్జా మస్రూర్ అహ్మద్ ఖలీఫతుల్ మసీహిల్ ఖామిస్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ క్రీ.శ. 25 సెప్టెంబర్ 2015 తేదీన మస్జిద్ ఫజల్, లండన్‌లో ప్రసంగించిన ఈదుల్ అజ్‌హా ఖుత్బా .**

మనందరికి తెలిసిన విషయం ఏమనగా ఈ రోజు మనము ఈదుల్ అజ్‌హా జరుపుకొనుచున్నాము. హజ్రత్ ఇబ్రాహీం మరియు హజ్రత్ ఇస్మాయిల్ అలైహిముస్సలాంల త్యాగాల అనుబంధము ఈ పండుగతో కలదు. అంతేగాక ఆదమ్ అలైహిస్సలాం సంతానం ఎక్కడైతే తమ స్వీయ త్యాగాలను ఒక ఉన్నతమైన శిఖర స్థాయికి చేర్చినదో, అక్కడే వారి వంశీయులు మరో నూతన త్యాగాలకు పునాదులు వేసి ఆ కాలంతో కూడ అనుబంధమును ఏర్పర్చిరి. దైవ ఏకత్వం కొరకు విగ్రహాలను పగలగొట్టి, తమ బంధువుల వ్యతిరేకతను చవిచూసిన నాటి నుండే హజ్రత్ ఇబ్రాహీం అలైహిస్సలాం త్యాగాల పరంపర మొదలైనది. అదే క్రమంలోనే వారు మంటలో వేయబడిరి. కాని ఆ సమయంలో అల్లాహ్ తాలా వారిని రక్షించుటకై ఆ మంటను చల్లార్చెను. అంతేగాక హజ్రత్ ఇబ్రాహీం అలైహిస్సలాం తమ కుమారున్ని దైవప్రీతి కొరకు బలిచ్చుటకు సిద్ధమై, తమ సంతానపు త్యాగానికి కూడ పునాదులు వేసిరి. ఆ తరుణంలో వారి కుమారుడు కూడ తన త్యాగాన్ని సమర్పించెను. తాను బలి అగుటకు సిద్ధమై ఒక త్యాగస్ఫూర్తిని ఇచ్చిరి. అంతేగాక తమ వారందరి నుండి విడిపోయి మరో త్యాగాన్ని నెలకొల్పిరి. కాని ఇలా బలిచ్చుట, లేదా బలిచ్చుటకు సిద్ధమగుట బహుశా హజ్రత్ ఇబ్రాహీం అలైహిస్సలాం గారి కాలంలో ఇదేమి పెద్ద త్యాగము కాదు. ఎందుకనగా ఆ కాలంలో మానవులను బలిచ్చుట కూడ ఆనవాయితియే. కాని 90 సంవత్సరముల వయస్సులో జన్మించిన ఒక్కగానొక్క కుమారున్ని బలి ఇవ్వడం కొరకు సిద్ధము చేయడమే ఈ త్యాగానికి కీర్తి ప్రతిష్టలను చేకూర్చినది. అంతేగాక తన భార్యను, కుమారున్ని నీరు, జనావాసం లేని ఒక అరణ్యంలో దైవాదేశంతో వదిలి రావడం జరిగినది. ఈ స్ఫూర్తియే తమ వారసుల త్యాగాన్ని ఉన్నత శిఖరానికి చేర్చినది. ఎందుకనగా అంతటి భయానక అరణ్యంలో, త్రాగడానికి నీరు లేదు, తినడానికి తిండి లేదు, అడవి మృగాలతో ఆపద ఉన్నప్పటికి, అట్టి పరిస్థితులలో కూడ భార్యను, కుమారున్ని విడిచి రావడం సాధారణ విషయం కాదు, చిన్న పాటి త్యాగము కాదు. అలా అని ఇదియే ఉన్నతమైన త్యాగము అని కూడ చెప్పుకోలేము. ఉన్నత శిఖరానికి చేరుకునే త్యాగానికి వారి త్యాగము కేవలం ఒక ఆరంభము మాత్రమే, దీని ద్వారా అల్లాహ్ తాలా మానవున్ని త్యాగ స్ఫూర్తిలో ఎంతటి ఉన్నత శిఖరాన్ని అధిరోహింప జేయునో ప్రకటించ దలుచుకున్నాడు. అందుకే మన ప్రవక్త హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహివసల్లం ద్వారా త్యాగపు అంతిమ దశను ప్రదర్శింప జేసాడు. మరియు పరిపూర్ణులైన మానవుని ద్వారనే ఈ త్యాగం అంతిమ దశకు చేరుకున్నది. అదే విధముగా అల్లాహ్ తాలా సహాయ సహకారములు కేవలం హజ్రత్ ముహమ్మద్ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం గారి ఆదర్శంలోనే మరియు వారి (స.అ.సం) జీవితంలోనే మనకు కనువిందు చేస్తాయి.

హజ్రత్ ఇబ్రాహీం అలైహిస్సలాం జీవితము కూడ మనకు ఒక ఉదాహరణ అని పేర్కొనుటలో ఎలాంటి సందేహం లేదు. కాని హజ్రత్ ముహమ్మద్ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం జీవితం మనకు ఒక సంపూర్ణ మార్గదర్శకం. హజ్రత్ ఇబ్రాహీం అలైహిస్సలాం జీవితంలో ఏ త్యాగ స్ఫూర్తి మనకు కనువిందు చేయునో ఆ త్యాగ స్ఫూర్తి అంతిమ మరియు ఉన్నతమైన దశ మనకు కేవలం హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహివసల్లం జీవితంలోనే కనిపించును. హజ్రత్ ఇబ్రాహీం అలైహిస్సలాం జీవితంలో సంభవించిన సంఘటనలు మరియు వారు ఎదుర్కొనిన సమస్యల సమయాలలో అల్లాహ్ తాలా అందించిన సహాయంనకు ఎన్నో రెట్లు అధికంగా సహాయ సహకారాలు అందించినట్లు మనకు హజ్రత్ ముహమ్మద్ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం గారి జీవితంలో కనువిందు చేయునను విషయంను హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారు ఒక చోట ఇలా తెల్పుచున్నారు.

"పరిశీలించదగిన విషయం ఏమనగా మన ప్రియతమ నాయకుడు, దైవాంశ సంభోదకుడు, అవతార పురుషుడు సల్లల్లాహు అలైహి వసల్లం హజ్రత్ ఇబ్రాహీం అలైహిస్సలాం స్వభావం, మరియు గుణగణాలతో జన్మించిరి. ఉదాహరణకు ఏ విధముగానైతే హజ్రత్ ఇబ్రాహీం అలైహిస్సలాం ఏకేశ్వర ఆరాధనను స్వీకరించి స్వయంగా తనను తాను మంటలో పడవేసుకొనగా, **"కుల్ నా యా నారు కూని బరదవ్ వసలామా"** (అన్బియా:70) ఆదేశంతో సురక్షితంగా బయట పడినట్లు, మన ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం గారు కూడ ఏకేశ్వర ఆరాధనను స్వీకరించినందున, వారి అవతరణ సమయంలో అన్ని వర్గాల వారిలో మరియు ప్రపంచమంతట ఉద్రిక్తతమైన అల్లకల్లోలపు మంటలలో తమను తాము పడవేసుకొనగా **"వల్లాహు యా'సిమునక మినన్నాస్"** (అల్ మాఇదా:68) అను దైవాదేశం వలన ఆ మంటల నుండి సురక్షతంగా బయటపడిరి. అదే విధముగా హజ్రత్ ఇబ్రాహీం అలైహిస్సలాం విగ్రహాలను తమ స్వహస్తములతో పగలగొట్టినట్లు హజ్రత్ ముహమ్మద్ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం కూడ ఖానా కాబాలో ప్రతిష్టించిన విగ్రహాలను తమ స్వహస్తములతో పగలగొట్టిరి. ఏ విధముగానైతే హజ్రత్ ఇబ్రాహీం అలైహిస్సలాం ఖానా కాబా యొక్క నిర్మాణ కర్తయో అదే విధముగా హజ్రత్ ముహమ్మద్ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం కూడ ప్రపంచము మొత్తమును ఖానా కాబా వైపు దృష్టి కేంద్రీకరింపజేసిన కర్త. మరియు హజ్రత్ ఇబ్రాహీం అలైహిస్సలాం ఏకేశ్వర ఆరాధనకు పునాది వేయగా, హజ్రత్ ముహమ్మద్ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఏకేశ్వర ఆరాధనను పరిపూర్ణం చేయడమేగాక, అల్లాహ్‌పై విశ్వాసంను ఏర్పర్చుకొను ప్రతి ఒక్కరు హజ్రత్ ముహమ్మద్ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం గారి ద్వారనే అల్లాహ్ అనుగ్రహం మరియు అతని కరుణపై పటిష్టతను పొందుటను నేర్చుకొనిరి, ఇకపై కూడ నేర్చుకొందురు. ఏ విధముగానైతే హజ్రత్ ఇబ్రాహీం అలైహిస్సలాం ఏకేశ్వరుని అవగాహన, ఆలోచన లేని మరియు ఏ దైవ గ్రంథము అవతరించని జాతిలో జన్మించిరో, అదే విధముగా హజ్రత్ ముహమ్మద్ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం కూడ మూర్ఖత్వంతో నిండిన, ఏ దైవ గ్రంథము అవతరించని సమాజంలో అవతరించిరి. అదే విధముగా హజ్రత్ ఇబ్రాహీం అలైహిస్సలాంతో మరో పోలిక ఏమనగా అల్లాహ్ తాలా హజ్రత్ ఇబ్రాహీం అలైహిస్సలాం హృదయమును పరిశుభ్ర పరిచినందున వారి సన్నిహితులు, మిత్రులు దైవారాధన ఎందుకు చేయడం లేదని కల్గిన గుబులు వలన ఈ ప్రపంచములో అల్లాహ్ గాక మరెవ్వరు వారికి తోడుగా లేకుండిరి. అదే విధముగా అంత కన్నా అధికంగా మన ప్రవక్త హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లంతో అట్టి ఘటనలు ఎదురైనవి. మక్కా పట్టణమంతయు హజ్రత్ ముహమ్మద్ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లంనకు ఏదో ఒక రకమైన బంధుత్వం ఉన్నప్పటికి కేవలం ఏకేశ్వర ఆరాధన వైపు ఆహ్వానించడం వలన వారి బంధువులందరు ప్రవక్త గారికి శత్రువులైరి, చివరికి అల్లాహ్ తాలా గాకా మరెవ్వరు కూడ ప్రవక్త గారికి తోడు నిలువకుండిరి. మరల ఏవిధముగానైతే హజ్రత్ ఇబ్రాహీం అలైహిస్సలాంను ఒంటరిగా పొందిన అల్లాహ్ తాలా వారికి ఆకాశంలోని నక్షత్రముల వలే సంతానంను అందించినట్లు, హజ్రత్ ముమమ్మద్ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లంను కూడ ఒంటరిగా పొంది అనేకులను అందించెను. మరల వారి అనుచరులు వారి సాన్నిహిత్యం ద్వార ఆకాశ నక్షత్రముల వలె కేవలం అసంఖ్యాకులుగా తయారవడమే గాకుండ వారి హృదయాలు ఆరాధనపు తేజస్సుతో మిరిమిట్లు గొల్పేవి,

(తిర్యాఖుల్ ఖులూబ్, రూహానీ ఖజాయిన్, సంపుటి 15, పుట 476-477, అనుబంధము)

ఒక్కసారి ఆలోచించండి, హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఉదహరిస్తు తెల్పినట్లు ఒకవైపు అన్యారాధకులు మంటను ఏర్పాటు చేసి హజ్రత్ ఇబ్రాహీం అలైహిస్సలాం గారిని అందులో వేయగా, అల్లాహ్ తాలా ఆ మంటలను చల్లార్చుటకు వర్షమును కురిపించెను. ఆ మంటలు చల్లారిపోగా హజ్రత్ ఇబ్రాహీం అలైహిస్సలాం ఆ మంటల నుండి క్షేమంగా బయటపడిరి. అన్యారాధకులు కేవలం బాహ్యమునే తిలకించు చుండిరి. వారు మంటలను చెలరేపగానే మబ్బులు ఆ ప్రాంతమును కమ్ముకొని వర్షించగా ఆ మంటలు చల్లారినవి. ఆ చర్యతో దేవుడు బహుశా వీరినే ఇష్టపడుచున్నట్లు వారు భావించిరి. అందుకే వారు హజ్రత్ ఇబ్రాహీం అలైహిస్సలాంను విడిచి వేసిరి. కాని మక్కా వాసులు అపజయాలను చూస్తు కూడ 10 సంవత్సరముల వరకు యుద్ధపు మంటలను చెలరేపుతూనే ఉండిరి. అయినను చివరికి వారికి అపజయమే కల్గినది. అంతేగాక హజ్రత్ ముహమ్మద్ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లంను కాల్చివేయుటకు, అంతం చేయుటకు ఏ యుద్ధాలనైతే తలపెట్టిరో ఆ యుద్ధాలే ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం విజయాలకు, అభివృద్ధికి దోహద పడినవి. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారు **"వల్లాహు యా'సిముక మినన్నాస్"ను** వివరిస్తు ఒక చోట ఇలా తెల్పిరి:

(మిగతా భాగము 7 వ పేజిలో చదువుము)

# జుమా ప్రసంగము

ఇది జమాఅత్ పదవిదారుల ఎన్నికల సంవత్సరమని నేను కొన్ని రోజుల క్రితమే ప్రస్తావించినాను. ఇప్పుడు అనేక చోట్ల ఎన్నికలు ముగిసినవి. జాతీయ స్థాయిలో, స్థానికంగా క్రొత్త పదవిదారులు తమ బాధ్యతలను స్వీకరించినారు. పదవి దారులలో కొన్ని ప్రాంతాలలో కొందరు అమీర్లుగా, మరి కొన్ని ప్రాంతాలలో కొందరు సదర్‌లు మరియు మరి కొందరు సభ్యులు నూతనంగా ఎన్నుకోబడినారు.

ఇదొక ప్రత్యేక గుర్తింపుగా యుండవలెను. జమాఅత్ కార్యముల నిర్వహకులు ప్రత్యేకముగా సదా నిష్టాపరతపై నిలుచుచు, తమ నిష్టాపరత స్థాయిని పెంచుకొంటూ తమ కార్యమును నిర్వర్తించవలెను. వారి సత్య స్థాయిలో ఏమాత్రం తగ్గుదల యున్నను, లోపమున్నను వారి నిష్టాపరత స్థాయి జమాఅత్ ఒక సాధారణ వ్యక్తికి ఆదర్శం కానిచో వారు తమ ప్రతిజ్ఞ, తమ పదవుల, తమ న్యాసముల హక్కు చెల్లించువైపు శ్రద్ధ వహించడం లేదని స్పష్టమగును.

అల్లాహ్ తఆలా హక్కులలో అన్నిటికంటే పెద్ద హక్కు ప్రార్థన. ఆ హక్కు చెల్లింపుకై నమాజులను స్థాపించాలని, సామూహిక నమాజ్‌లు సలుపుటకు ప్రయత్నించవలెనని పురుషులను ఆదేశించడమైనది. తద్వారా మన మస్జిదులు, నమాజ్ కేంద్రములు ఆవాసం పొందుటయే గాక అల్లాహ్ తఆలా శుభములను కూడ పొందు వారమగుదుము. తమ ఆచరణాత్మక ఆదర్శముతో జమాఅత్ సభ్యులను కూడ సంస్కరించు వారమగుదుము. అల్లాహ్ తఆలా అనుగ్రహములకు వారసులగుదుము. వారి కార్యములలో కూడ సౌలభ్యము కలుగును.

పదవిదారులలో ఉండవలసిన మరో ప్రత్యేకత ఏమనగా తమ సిబ్బంది పట్ల సత్ప్రవర్తనతో వ్యవహరించవలెను. జమాఅత్ కార్యములు అధికంగా స్వచ్ఛందీకులతోనే కొనసాగుతుంటాయి. జమాఅత్ సభ్యులు జమాఅత్ కార్యమునకై సమయంను కేటాయిస్తుంటారు. వారు అల్లాహ్ తాలా ప్రీతిని పొందుటకే సమయాన్ని కేటాయిస్తారు. వారికి జమాఅత్ పట్ల అనుబంధము, అభిమానం ఉన్నందునే సమయాన్ని కేటాయిస్తారు. కావున పదవి దారులు కూడ తమ సహోద్యోగుల మనోభావలను గౌరవిస్తు వారితో సత్ప్రవర్తనగా మసలు కొనవలెను. ఇదియే అల్లాహ్ తాలా ఆదేశము.

వసియ్యత్ చేసిన వారి గురించి నేను చెప్పదలచిన విషయమేమనగా తమ చందాను సక్రమంగా చెల్లించుట దానిని భద్రపరచుట మూసి బాధ్యత. కాని మూసీల లెక్కలను పూర్తి చేయుట కేంద్ర కార్యాలయ లేదా సంబంధిత కార్యదర్శుల కర్తవ్యము కూడ. వారి చందా స్థితిగతుల గురించి అవసరమొచ్చినప్పుడు గుర్తు కూడ చేయవలెను.

**సయ్యిద్నా అమీరుల్ మొమినీన్ హజ్రత్ మిర్జా మస్రూర్ అహ్మద్ ఖలీఫతుల్ మసీహుల్ ఖామిస్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్**
**క్రీ.శ. 15 జులై 2016 ( 15 వఫా 1395 హి.ష) తేదీన మస్జిద్ ఫజల్, లండన్‌లో ప్రసంగించిన ఖుత్బా జుమా.**

أَشْهَدُ أَنْ لَّا إِلٰهَ إِلَّا اللهُ وَحْدَهُ لَا شَرِيكَ لَهُ وَأَشْهَدُ أَنَّ مُحَمَّدًا عَبْدُهُ وَرَسُولُهُ
أَمَّا بَعْدُ فَأَعُوذُ بِاللهِ مِنَ الشَّيْطٰنِ الرَّجِيمِ - بِسْمِ اللهِ الرَّحْمٰنِ الرَّحِيمِ
اَلْحَمْدُ لِلّٰهِ رَبِّ الْعَالَمِينَ ۔ اَلرَّحْمٰنِ الرَّحِيمِ ۔ مٰلِكِ يَوْمِ الدِّينِ ۔
اِيَّاكَ نَعْبُدُ وَاِيَّاكَ نَسْتَعِينُ ۔ اِهْدِنَا الصِّرَاطَ الْمُسْتَقِيمَ ۔
صِرَاطَ الَّذِينَ اَنْعَمْتَ عَلَيْهِمْ غَيْرِ الْمَغْضُوبِ عَلَيْهِمْ وَلَا الضَّآلِّينَ ۔

ఇది జమాఅత్ పదవిదారుల ఎన్నికల సంవత్సరమని నేను కొన్ని రోజుల క్రితమే ప్రస్తావించాను. ఇప్పుడు అనేక చోట్ల ఎన్నికలు ముగిసినవి. జాతీయ స్థాయిలో, స్థానికంగా క్రొత్త పదవిదారులు తమ బాధ్యతలను స్వీకరించినారు. పదవి దారులలో కొన్ని ప్రాంతాలలో కొందరు అమీర్లుగా, మరి కొన్ని ప్రాంతాలలో కొందరు సదర్లుగా మరియు మరి కొందరు సభ్యులు నూతనంగా ఎన్నుకోబడినారు. కాని చాలా ప్రాంతాలలో ముందు నుండే పని చేయుచున్న వారినే మరల పదవి దారులుగా ఎన్నుకోవడం జరిగినది. జమాఅత్ సేవ కొరకు తమను ఎన్నుకొన్నాడని భావించి క్రొత్తగా ఎన్నికైన వారు అల్లాహ్ తఆలాకు కృతజ్ఞతలు తెలుపుచు అతని ఆస్థానములో మోకరిల్లుచు, తమకు అప్పగించబడిన పదవి హక్కులను వినయముతో చెల్లించుటకు అవకాశం కల్పించవలెనని అల్లాహ్ తఆలాను సహాయము యాచించవలెను. మరల ఎన్నుకోబడిన పదవి దారులు కూడ మరల సేవచేయు అవకాశమును అల్లాహ్ తఆలా కల్పించినందునకు కృతజ్ఞతలు తెలుపుచు, పూర్తి సామర్థ్యములతో పదవుల హక్కు చెల్లించుటకు అవకాశంను కల్పించుమని దు:ఆలు చేస్తుండాలి. గత సేవలో తమచే దొర్లిన లోపములు, అలసత్వములు, నిర్లక్ష్యముల వలన పదవుల హక్కు చెల్లించలేక పోయినందున అల్లాహ్ తఆలా క్షమించుగాక!. తన శుభములను చేకూర్చుతు రాబోవు మూడు సంవత్సరముల కొరకు మరల మీకు సేవ చేయు భాగ్యమును అనుగ్రహించి నందున, తమకు అప్పగించబడిన భాధ్యతలలో లోపములు, అలసత్వములు, నిర్లక్ష్యములు దొర్లకుండా, ఆయా పదవుల హక్కు చెల్లించు శక్తులను అనుగ్రహించు గాక!.

జమాఅత్ సేవను సాధారణ సేవగా, సామాన్యమైనదిగా పరిగణించ కూడదని మీరు గుర్తుంచుకోవలెను. మనలో ప్రతి ఒక్కరు వారు పదవి దారులైనను లేదా సాధారణ అహ్మదీయులైనను ధర్మమునకు ప్రపంచముపై ప్రాధాన్యత నిచ్చెదనని ప్రతిజ్ఞ చేసియున్నారు. ఒక వ్యక్తిని ధార్మిక సేవకై, లేదా మరేదైన ప్రత్యేక సేవకై పదవి దారులుగా ఎన్నుకోబడినప్పుడు, లేదా నియమించినప్పుడు ఆ సేవలను ఇతరుల కన్న ఎక్కువ శ్రద్ధతో కొనసాగించ వలసిన బాధ్యత పదవి దారులపై గలదు. ఈ ప్రతిజ్ఞ వారు అల్లాహ్ తాలాతో చేసినారని గుర్తుంచుకోవలెను. మరియు తమ ప్రతిజ్ఞలను తప్పకుండా నెరవేర్చవలెనని అల్లాహ్ తాలా పవిత్ర ఖుర్ఆన్‌లో అనేక చోట్ల ఆదేశించినాడు. మీరు స్వీకరించిన, మీకు అప్పగించిన ఈ పదవులు ప్రతిజ్ఞలని అల్లాహ్ తఆలా స్పష్టముగా తెలిపిన విషయమును మీరు సదా గుర్తుంచుకొనుము. కనుక తమ పదవులను, ప్రతిజ్ఞలను నిర్వర్తించుము. ఒక చోట అల్లాహ్ ఆఆలా తమ మాట ప్రకారము నడిచేవారి చిహ్నము గురించి ఇట్లు తెలిపెను. وَالْمُوفُونَ بِعَهْدِهِمْ اِذَا عٰهَدُوْا (అల్ బఖరహ్:178) అనగా వాగ్దానములు చేసినప్పుడు తమ వాగ్దానములను నిర్వర్తించువారు.

ఇదొక ప్రత్యేక గుర్తింపుగా యుండవలెను. జమాఅత్ కార్యముల నిర్వహకులు ప్రత్యేకముగా సదా నిష్టాపరతపై నిలుచుచు, తమ నిష్టాపరత స్థాయిని పెంచుకొంటూ తమ కార్యమును నిర్వర్తించవలెను. వారి సత్య స్థాయిలో ఏమాత్రం తగ్గుదల యున్నను, లోపమున్నను వారి నిష్టాపరత స్థాయి జమాఅత్‌కు చెందిన ఒక సాధారణ వ్యక్తికి ఆదర్శం కానిచో వారు తమ ప్రతిజ్ఞ, తమ పదవుల, తమ న్యాసముల హక్కు చెల్లించు వైపు శ్రద్ధ వహించడం లేదని స్పష్టమగును.

కనుక అమీర్లు, సదర్లు తమ కార్యవర్గము కొరకు, జమాఅత్ సభ్యుల కొరకు ప్రథమంగా తాము ఆదర్శముగా నిలువలెను.

సంస్కరణ (తర్బియత్) కార్యదర్శులున్నారు. సంస్కరణ కార్యము వీరికి అప్పగించబడెను. ఆదర్శములు ఏర్పడినప్పుడే సంస్కరణ కార్యము ఉత్తమముగా కొనసాగును. సేవకులు, బాధ్యులు ఇతరులకు ఉపదేశములు చేయువారు స్వయముగా ఆచరించి చూపవలెను. జమాఅత్ సంస్కరణ బాధ్యత తమకు అప్పగించబడినందున సంస్కరణ కార్యదర్శులు జమాఅత్ సభ్యులకు ఆదర్శముగా నిలువలెను.

సంస్కరణ శాఖలు క్రియా శీలకం అయినచో ఇతర శాఖల కార్యములు వాటంతట అవే కొనసాగుచుండునని నేనింతకు ముందు అనేక సార్లు తెల్పినాను. జమాఅత్ సభ్యుల సంస్కరణ స్థాయి ఎంత గొప్పగా యుండునో అంతే సులభముగా ఇతర శాఖల కార్యములు కొనసాగును. సాధారణ వ్యవహారముల (ఉమూరె ఆమ) కార్యదర్శి పని సులభమగును. ప్రచార కార్యదర్శి పని సులభమగును. న్యాయ విభాగ పని సులభమగును.

సంస్కరణ కార్యమును మొదట తమ గృహముల నుండి ప్రారంభించాలని నేను తరచుగా కార్యవర్గ సమావేశములలో ప్రస్తావిస్తుంటాను. కేవలం తర్బియత్ కార్యదర్శి గృహము మాత్రమే గాక కార్యవర్గ సభ్యుల ప్రతి ఒక్కరి గృహము ఇందులో అంతర్భాగలే. అన్నిటికంటే ముఖ్యముగా కార్యవర్గము తమను తాము సంస్కరించు కోవలెను. జమాఅత్ యొక్క అమీర్/సదర్, తర్బియత్ కార్యదర్శి ఏ కార్యక్రమము నిర్వహించినా తమ కార్యవర్గము వీటిని పాటిస్తున్నదా? లేదా ? అని ముందుగా గమనించవలెను. అల్లాహ్ తఆలా ప్రాథమిక ఆదేశములు, మానవ జన్మ ఉద్దేశమును కారవ్యర్గ సభ్యులు పాటించుచున్నారా? లేనిచో నిష్టాపరత లేదని గ్రహించవలెను.

అల్లాహ్ తఆలా హక్కులలో అన్నిటి కంటే పెద్ద హక్కు ప్రార్థన. ఆ హక్కు చెల్లింపుకై నమాజులను స్థాపించాలని, సామూహిక నమాజ్‌లు సలుపుటకు ప్రయత్నించవలెనని పురుషులను ఆదేశించడమైనది. తద్వారా మన మస్జిదులు, నమాజ్ కేంద్రములు ఆవాసం పొందుటయే గాక అల్లాహ్ తఆలా శుభములను కూడ పొందు వారమగుదుము. తమ ఆచరణాత్మక ఆదర్శముతో జమాఅత్

సభ్యులను కూడ సంస్కరించు వారమగుదుము. అల్లాహ్ తఆలా అనుగ్రహములకు వారసులగుదుము. వారి కార్యములలో కూడ సౌలభ్యము కలుగును. కేవలం మాటలకే పరిమితము గాకుండా, తమ మాటలు, తమ కార్యాచరణలు ఎంత మేరకు సమానంగా యున్నవో బాధ్యత గల వారు ముందుగా ఆత్మ పరిశీలన చేసుకోవలెను. అల్లాహ్ తఆలా ఇట్లనెను. يَاَيُّهَا الَّذِيْنَ اٰمَنُوْا لِمَ تَقُوْلُوْنَ مَا لَا تَفْعَلُوْنَ (అస్సఫ్:3) అనగా ఓ విశ్వాసులారా! మీరు ఆచరించని వాటిని ఎందుకు ఆదేశించెదరు? "ప్రపంచములో ఆదేశించి ఆచరించని వారుండిరి, యున్నారు, యుందురని ఈ సూక్తి తెలుపుచున్నదని" హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం అనిరి. "స్వచ్ఛత లేని హృదయము, ఆచరణ శక్తి లేని మానవుని సంభాషణలు ప్రభావము చూపవని నేను తెల్పిన విషయమును మీరు వినుము, గట్టిగా గుర్తుంచుకొనుము".

(మల్ఫూజాత్ సంపుటి 1, పుట 67. ఎడిషన్ 1985, లండన్)

మరల ఇట్లనిరి. "ఆచరించకుండా కేవలం మాటలకే, పదాలకే పరిమితమైనచో ఎలాంటి ప్రయోజనం చేకూరదు", మరల ఇట్లనిరి "కేవలం ఒట్టి మాటలకు అల్లాహ్ సన్నిధిలో ఎలాంటి ప్రాధాన్యత ఉండదు".

(మల్ఫూజాత్ సంపుటి 1, పుట 77. ఎడిషన్ 1985, లండన్)

ఆచరణ లేకుండా ఒకవేళ కేవలం మాటలకే పరిమితమైనచో అల్లాహ్ దృష్టిలో ఆ వ్యక్తికి ఎలాంటి ప్రాముఖ్యత ఉండదు.

కావున హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం అల్లాహ్ తాలా ఆదేశములను విపులీకరించి మన ముందు ప్రస్తావించిరి. అవి ఏమనగా మన మాట, కార్యములో వ్యత్యాసము ఉండకూడదు. అన్నిటి కంటే ఎక్కువగా ఈ విషయమును మన పదవిదారులు తమ దృష్టియందుంచుకోవలెను.

దూరము ఎక్కువగా యున్న చోట, తక్కువ గృహములు యున్నచోట, మస్జిదులు లేని చోట, నమాజ్ కేంద్రములు లేని చోట గృహములలో నమాజులు సల్పు ఏర్పాటు చేయవచ్చును. ఆచరణలో ఇది కష్టమేమి కాదు. అహ్మదీయులలో అనేకులు గృహములలో నమాజ్‌లు సల్పుదురు. వారు క్రమంగా జమాఅత్ సేవలు నిర్వహించే వారు కాదు, వారు కార్యవర్గ సభ్యులు అంతకన్న కారు. అయినను తమ గృహములలో వారి చుట్టు గల అహ్మదీయులను ప్రోగు చేసి సామూహిక ప్రార్ధనలు సల్పుచుందురు. ఆలోచన ఉన్నచో అసాధ్యమనేది ఏమియు ఉండదు. మన పదవి దారులందరిలో సామూహిక ప్రార్ధనలను సల్పు ఆలోచనలు తప్పకుండా ఉండవలెను. అలా కానిచో తమ న్యాసములను చెల్లించు వారలుగా మిగులరు. వాస్తవానికి పవిత్ర ఖుర్ఆన్ న్యాసములు చెల్లించమని పదే పదే ఆదేశిస్తున్నది.

కావున తమ న్యాసములను చెల్లించు, వాగ్దానములను నెరవేర్చుటకు ప్రయత్నించుటయే, వాటిపై ప్రత్యేక శ్రద్దను కనబర్చుటయే ఒక స్వచ్ఛమైన విశ్వాసి లక్షణం అని అల్లాహ్ తాలా తెల్పినట్లు పదవి దారులందరు గుర్తుంచు కోవలెను. మాకు అప్పగించిన బాధ్యతలను లేదా సేవలు చేయుదుమని వారు చేసిన వాగ్దానములను నెరవేర్చుటలో ఏమైన లోపాలు ఉన్నాయా?, లేక మనమే నిర్లక్ష్యము వహిస్తున్నామా? అని పరిశీలించుకోవలెను. ఎందుకనగా ఇది సాధారణ విషయం కాదు. అల్లాహ్ తాలా పవిత్ర ఖుర్ఆన్‌లో తెల్పినట్లు "ఇన్నల్ అహద కాన మస్‌ఊలా" (బని ఇస్రాయీల్ః 35) అనగా ప్రతి వాగ్దానమునకు ఏదో ఒక రోజున సమాధానం ఇవ్వవలసి యుండును. ప్రార్ధనలు ఒక ప్రాథమిక అంశం. మానవుని జన్మ ఉద్దేశము కూడ ఇదియే. ఈ హక్కును మనము చెల్లించవలెను. పదవిదారులు ప్రత్యేకముగా ఇందులో ఎలాంటి అలసత్వము చూపకూడదు. వాస్తవానికి నిజమైన ఏ విశ్వాసి కూడ అలసత్వము వహించకూడదు.

ఇవియే గాకుండా ప్రజల హక్కులను నెరవేర్చు విషయములను గూర్చి, మరియు జమాఅత్ సభ్యులతో పదవి దారులు ఏ విధముగా ప్రవర్తించవలెను? అదే విధముగా పదవి దారుల బాధ్యతలను గూర్చి ప్రత్యేకంగా వారికి తెలుపుట కూడ ముఖ్యమే.

ఏ పదవి దారుడు కూడ అధికారి కావలెననే ఆలోచనతో, లేదా అధికారిగా ఎన్నుకొందురనే భావనతో ఏదేని పదవికి నియమించబడడు. ఇస్లాంలో పదవి దారుని భావనే భిన్నముగా యుండును. ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం వారిని "జాతి నాయకుడు, జాతి సేవకుడని" తెలిపినారు. (కన్‌జుల్ ఆమాల్, కితాబుల్ సఫర్, రెండవ భాగం, ఆదాబుస్సఫర్ సంపుటి 6, పుట 302. హదీస్ 17513. ప్రచురణ అల్ కుతుబుల్ ఇల్మియ్యహ్ బేరూత్ 2004)

కావున ఒక పదవి దారుడు తన న్యాసముల హక్కులను చెల్లించు విషయంలో అతని జాతికి అతడు సేవకుడై యుండును. కేవలం మానవునిలో త్యాగస్ఫూర్తి ఉన్నప్పుడే ఈ స్థితి ఏర్పడుతుంది. అతనిలో వినయ విధేయతలు ఉండవలెను. ఇతరుల సహన ప్రమాణికం కన్న పదవి దారుల సహన ప్రమాణికం అధికంగా ఉండవలెను. కొన్ని సార్లు పదవి దారులకు కొన్ని మాటలను వినవలసి వచ్చును. వినవలసి వచ్చినచో వినవలెను. తమ ఓర్పు స్థాయి ఎంత వరకున్నదో, తమ వినయ స్థాయి ఎంత యున్నదో పదవి దారులు స్వయముగా పరిశీలించు కోవచ్చును. కొన్ని సందర్భాలలో పదవి దారులలో కొందరికి ఏ మాత్రం ఓర్పు లేదనే విషయం బయట పడుతుంది. ఎవరైనా అమర్యాదగా వ్యవహరించినచో వీరు కూడ కోపమును ప్రదర్శించెదరు. ఒక వేళ ఒక సాధారణ పౌరుడు అమర్యాదగా ప్రవర్తించినచో అతనికి ఎలాంటి నష్టము వాటిల్లదు. అతనిని గూర్చి అమర్యాదస్థుడని మాత్రమే అందురు. అతనిని గుణహీనుడందురు. కాని ఒక పదవి దారుని నోటి నుండి పొరపాటున కూడ ఏమైనా అసభ్యకర పదాలు ఉచ్చరించ బడినచో ఆ పదవి దారుని గౌరవ ప్రతిష్టలకే భంగం వాటిల్లును. అంతేగాకా జమాఅత్ సభ్యులపై కూడ చెడు ప్రభావం పడును. జమాఅత్ యొక్క ప్రమాణికం, లేదా హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం జమాఅత్‌ను ఏ ప్రమాణికంపై చూడాలనుకున్నారో ఆ ప్రమాణికంలో రవ్వంత తగ్గుదల ఏర్పడినను జమాఅత్‌కు చెడ్డ పేరు వచ్చే అవకాశములు అధికంగా యుండును లేదా చెడ్డ పేరు వచ్చును. కొన్ని ప్రాంతాలలో ఇట్టి ఉదాహరణలు కూడ లభించును. కొందరు మస్జిదులలో కూడ తగువులాడు కొందురు. ఈ విషయములు బాలలలో, యువకులలో దుష్ప్రభావమును చూపును.

అల్లాహ్ తాలా మన నుండి ఏమి ఆశిస్తున్నాడు? మరియు త్యాగాలు చేయువారి కీర్తిని అల్లాహ్ తాలా ఏ విధముగా కొనియాడుచున్నాడో దానిని ఒక చోట వివరిస్తు "వ యు'సిరూన అలా అన్ ఫుసిహిం" (హషర్:10) అని తెల్పినాడు. అనగా ఒక విశ్వాసి తన వ్యక్తిత్వంపై తన ధార్మిక సోదరునికి అధిక ప్రాధాన్యత నిచ్చును. అన్సారులు (మదీన స్థానికులు) ముహజిరీనుల (మక్కా నుండి వలస వచ్చిన వారి) విషయములో ఈ ఉదాహరణలను నెలకొల్పిరి. ఇదియే మనకు అత్యుత్తమ ఉదాహరణ ప్రమాణికం. కొందరు ఇతరుల హక్కులను చెల్లించుట ఏమో గాని, కొన్ని సందర్భాలలో వారి హక్కులనే పూర్తి స్థాయిలో నెరవేర్చలేక పోవుదురు. కొన్ని వ్యవహారములలో నివేదిక పంపవలెననీ పదవి దారులకు కేంద్రము నుండి ఆదేశాలు పంపబడినప్పుడు వ్యవహారముల గురించి నిర్లక్ష్యముగా నివేదిక పంపించెదరు. సరియైన రీతిలో పరిశోధించరు. లేదా నివేదిక పంపబడదు. లేదా సమస్యను ఆలస్యము చేయుదురు. తద్వారా అవసరమున్న ఒక వ్యక్తి అవసరము పూర్తి అగుటకు దరఖాస్తు ఇచ్చినచో సమయమున అతని అవసరము తీరనందున అతనికి నష్టము కలుగును లేదా అతను బాధను భరించవలసి వచ్చును. కొందరు పదవి దారులు తమ పని భారమును సాకుగా చూపుదురు. కొందరి వద్ద ఎలాంటి సాకు యుండకున్నను నిర్లక్ష్యము వహింతురు. కాని వారి స్వంత పనులైనచో లేదా సమీపుల పని అయినచో ప్రాధాన్యతలు మారిపోవును.

నిజమైన సేవా దృక్పధము, త్యాగ స్ఫూర్తి, తమ పదవి సరియైన హక్కును చెల్లించుట అనగా ఒక వ్యాకులతతో ఇతరులకు సహాయము నందించడమే. ఇతరులకు ఉపయోగపడడమే. ఇట్టి త్యాగ స్ఫూర్తితో ఇతరుల బాధలను తమ బాధలుగా భావించి పని చేసినప్పుడు జమాఅత్ సభ్యుల త్యాగస్థాయి కూడ రెట్టింపగును. ఒకరు మరొకరి హక్కులను హరించే బదలు, ఇతరుల హక్కులు చెల్లించుటకు ముందుకు వచ్చెదరు. అన్ని స్థాయిలలో హక్కులు హరించే బదులు హక్కులు చెల్లించే స్ఫూర్తి, త్యాగము ఏర్పడినప్పుడే ప్రపంచములో శాంతి నెలకొనునని మనము ఇతరుల ముందు ఉపన్యసిస్తాము. కాని మనలో ఈ ప్రమాణిక స్థాయి లేనప్పుడు అల్లాహ్ తఆలాకు ఇష్టము లేని పని చేసిన వారమగుదుము.

పదవి దారులలో ప్రత్యేకముగా యుండవలసిన మరో లక్షణము వినయము. అల్లాహ్ తాలా ఒక స్వచ్ఛమైన భక్తుడి చిహ్నమును "యమ్‌షూన అలల్ అర్‌జి హూనా" (అల్ ఫుర్‌ఖాన్: 64) అనగా వారు భూమిపై వినయంతో నడుచుదురని తెలిపెను. కావున ఈ వినయంలో కూడ మన పదవి దారులు ఉన్నత ప్రమాణికాన్ని నెలకొల్పి చూపాలి. ఒక పదవి దారుడు ఎంత పెద్ద బాధ్యతను నెరవేర్చునో, అంతే ఎక్కువ వినయంను వారు ప్రజల విషయంలో ప్రదర్శించ వలసి యుండును. దీనినే పెద్దరికం అందురు. పదవి దారుల ప్రవర్తన ఎలా ఉన్నదని ప్రజలు గమనిస్తూనే ఉంటారు, అనుభవిస్తూనే ఉంటారు. ఒక పదవి దారుడు గతంలో ఇలా ఉండేవాడు, కాని అతను పదవి చేపట్టిన తరువాత నేడు నాకు సలామ్ చేయడమే గాకా, నా స్థితిగతులను కూడ అడిగి తెలుసుకున్నాడు. నా పట్ల చాలా మర్యాదను కనబర్చినాడు. వారి ఈ చర్య వలన నాకు చాలా సంతోషం కల్గినది, అంతేగాకా వారి పెద్దరికం కూడ తెలిసినదని కొందరు నాకు ఉత్తరములు వ్రాస్తుంటారు.

కావున తెలుసుకోవలసినది ఏమనగా జమాఅత్ సభ్యులలో అనేకులు పదవి దారుల ప్రేమానురాగాలను, ఆప్యాయత అనుబంధాల వలనే సంతోషం చెంది అన్ని రకాల త్యాగాలకు సిద్ధమవుతుంటారు. కాని ఒకవేళ ఎవరేని పదవి దారుని హృదయములో తమ పదవి వలన ఏ విధమైన గర్వము గాని, అహంకారము గాని ఏర్పడినచో ఈ విషయము అల్లాహ్ తఆలా నుండి అతన్ని దూరము చేయునని అతడు గుర్తుంచు కోవలెను. మానవుడు అల్లాహ్ తఆలా నుండి దూరమైనప్పుడు అతని కార్యములో శుభములు కలుగవు. ధార్మిక కార్యములు ఎల్లప్పుడు అల్లాహ్ ప్రీతి కొరకే చేపట్టవలెను. ఒకవేళ అతని లక్ష్యము అల్లాహ్ ప్రీతి కానప్పుడు అట్టి వ్యక్తి జమాఅత్‌కు ప్రయోజనము చేకూర్చుటకు బదలు నష్టమును చేకూర్చిన వాడగును.

కావున పదవి దారులందరు తమలో వినయం ఉన్నదా? లేదా? ఒకవేళ ఉన్నచో ఎంత మేర యున్నది? అని ప్రత్యేకంగా పరిశీలించుకోవలెను. హజ్రత్ ముహమ్మద్ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఇట్లు ఉపదేశించిరి. "ఒకరు ఎంతగా వినయ, విధేయతలను ప్రదర్శించెదరో అల్లాహ్ తాలా అతనిని అంత ఉన్నతికి చేర్చును"

(సహీ ముస్లిం, కితాబుల్ బిర్రు వ స్సలవాత్, వ అల్ ఆదాబ్, బాబ్ ఇస్తాజాబుల్ అఫ్వు వల్ తవాజీ, హదీస్ సంఖ్య 6487)

కావున ప్రతి పదవి దారుడు గుర్తుంచుకోవలసిన విషయం ఏమిటనగా అల్లాహ్ తాలా వారికి జమాఅత్‌కు సేవ చేయు భాగ్యము కల్పించి, వారిపై ఉపకారం చేసెను. కావున వారు తమ వినయ, విధేయతలలో మిక్కిలి అభివృద్ధి చెందడమే ఆ ఉపకారంనకు కృతజ్ఞత అగును. ఒకవేళ వినయ, విధేయతలలో అభివృద్ధి చెందనిచో వారు అల్లాహ్ తాలా యొక్క ఉపకారంనకు కృతఘ్నులగుదురు.

కొందరు సాధారణ పరిస్థితులలో కలిసినప్పుడు ఎంతో వినయమును చూపెదరు. కాని తమ క్రింది వారితో లేదా ఒక సాధారణ వ్యక్తితో భేదాభిప్రాయము ఏర్పడినప్పుడు వారిలో తక్షణమే తమ అధికార నాడి మేల్కొనును. తాము పెద్ద పదవి దారుడననే ఆలోచన అతనిలో కల్గి, తమ క్రింది స్థాయి వారి పట్ల అహంకార వైఖరిని ప్రదర్శించెదరు. కృత్రిమ వినయము. తమ క్రింది ఉద్యోగి అభిప్రాయ భేదము వ్యక్తపరచనంత వరకు, తమ ఇష్టమునకు విరుద్ధముగా మాట్లాడనంత

వరకు వినయమును ప్రదర్శించడము అసలు వినయం అనబడదు. ఇది కేవలం కల్పితమైన వినయం అనబడును. భేదాభిప్రాయములు ఉన్నప్పుడు, క్రింది స్థాయి ఉద్యోగి తమ కోరికకు భిన్నంగా నడుస్తున్నప్పుడు న్యాయమును అవలంభించి అతని అభిప్రాయముపై క్షుణ్ణంగా ఆలోచించి సరైన నిర్ణయము తీసుకొన్నప్పుడే వాస్తవమైన వినయం బహిర్గతమగును. ఆ వినయంతో ఉన్నతమైన ఔదార్యము కూడ బహిర్గతమగును. ఇలా జరిగినప్పుడే అది నిజమైన విధేయత అనబడును.

పదవి దారులు ఎల్లప్పుడు అల్లాహ్ తాలా యొక్క ఈ ఆదేశములను గుర్తుంచుకోవలెను. "వలా తుసయ్యిర్ ఖద్దకా లిన్నాసి వలా తమ్షి ఫిల్ అర్జి మరహా" (లుక్మాన్:19) మీరు ఆవేశంతో ప్రజలపై విరుచుక పడకండి, మరియు భూమిపై గర్వంతో నడవకండి.

భేదాభిప్రాయాల అంశంను గూర్చి వివరిస్తున్నందున ఇచట మరో విషయమును కూడ నేను మీ ముందు ప్రస్తావించెదను. అది ఏమనగా కొన్ని సందర్భాలలో కార్యవర్గీయుల అభిప్రాయమును తిరస్కరిస్తు అమీర్ జమాఅత్ తన అభిప్రాయము మేరకు తీర్మానం చేయు అధికారంను నియమములు కల్పించినను సాధ్యమైనంత వరకు అందరికి ఆమోదయోగ్యమైన విధానమును అవలంభించుటకు ప్రయత్నించవలెను. సలహాలతో, అధికుల అభిప్రాయముతో ఏకీభవిస్తు కార్యములు చేపట్టుటకు ప్రయత్నించవలెను. కొన్ని ప్రాంతాల అమీరులు ఈ అవకాశం నుండి అవసరమునకు మించి ప్రయోజనం పొందుటకు ప్రయత్నించెదరు. ఈ అవకాశంను కేవలం అత్యవసర సమయంలో, జమాఅత్ ప్రయోజనాల దృష్ట్యా, సందర్భాను సారంగా కార్య వర్గీయులపై దాని ఆవశ్యకతను వివరిస్తు జమాఅత్ ఉజ్వల భవిష్యత్కై వినియోగించుకోవలెను. ఇందుకై దు:ఆల ద్వారా అల్లాహ్ సహాయంను యాచించవలెను. కేవలం తమ వివేకం పైనే ఆధారపడకూడదు. ఈ అవకాశం సదర్ జమాఅత్‌లకు లేదని తెలుసుకోవాలి. కార్య వర్గీయుల అభిప్రాయంను తిరస్కరిస్తు తన అభిప్రాయమునే తీర్మాణంగా భావించే హక్కు జాతీయ స్థాయికి చెందిన సదర్‌కు కూడ లేదు. తమ తమ పరిధులను గుర్తుంచుకొనుటకు పదవి దారులందరు తప్పనిసరిగా నియమ, నిబంధనలను క్షుణ్ణంగా చదివి వాటిని అర్థం చేసుకోవలెను. ఒకవేళ నియమ, నిబంధనల ప్రకారం ప్రతి ఒక్కరు నడుచుకున్నచో కార్య వర్గీయుల మధ్య లేదా జమాఅత్ సభ్యుల మధ్య వ్యాకులత తలెత్తే చిన్న చిన్న సమస్యలన్నియు వాటికి అవియే దూరమగును.

పదవిదారులలో ఉండవలసిన మరో ప్రత్యేకత ఏమనగా తమ సిబ్బంది పట్ల సత్ర్పవర్తనతో వ్యవహరించుట. జమాఅత్ కార్యములు అధికంగా స్వచ్ఛందీకులతోనే కొనసాగుతుంటాయి. జమాఅత్ సభ్యులు జమాఅత్ కార్యమునకై సమయంను కేటాయిస్తుంటారు. వారు అల్లాహ్ తాలా ప్రీతిని పొందుటకే సమయాన్ని కేటాయిస్తారు. వారికి జమాఅత్ పట్ల అనుబంధము, అభిమానం ఉన్నందునే సమయాన్ని కేటాయిస్తున్నారు. కావున పదవి దారులు కూడ తమ సహోధ్యోగుల మనోభావాలను గౌరవిస్తు, వారితో సత్ర్పవర్తనగా మసలు కోవలెను. ఇదియే అల్లాహ్ తాలా ఆదేశము.

మరల ఇదే సత్ర్పవర్తనతో తమ ఉపాధికారులకు, సిబ్బందికి పని నేర్పుటకు కూడ కృషి చేయవలెను. తద్వారా జమాఅత్ కార్యములు సవ్యంగా ముందుకు కొనసాగును. జమాఅత్ కార్యములు అల్లాహ్ తాలాయే చెపట్టుననే విషయంలో ఎలాంటి సంశయం లేదు. కాని అనుభవం కల్గిన అధికారులు, పదవి దారులు ఇతరులకు ఆయా కార్యములను గూర్చిన విధానమును నేర్పించినచో వారికి పుణ్యఫలమే లభించును. అల్లాహ్ తాలా దయ వలన నాకు గాని, నా ముందు ఖలీఫాలకు గాని జమాఅత్ పనులు ఎలా కొనసాగుననే ఆవేదన ఉండేది కాదు. జమాఅత్ కార్యములను చేపట్టు అనేకులను ఏర్పాటు చేయుదునని ఈ విషయంలో అల్లాహ్ తాలా హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాంతో వాగ్దానం చేసినాడు.

(సేకరణ: బరాహీనే అహ్మదియ్య, రూహాని ఖజాయిన్, సంపుటి 1, పుట 267, అనుబంధము)

హజ్రత్ ఖలీఫతుల్ మసీహిస్సాలిస్ (రహ్మ) ఖిలాఫత్ సమయంలో నా కార్యాచరణ, నా వివేకం వలన జమాఅత్ ఆర్థిక వ్యవస్థ ఉత్తమముగా నడుచుచున్నదని ఒక అధికారి భావించెను. హజ్రత్ ఖలీఫతుల్ మసీహిస్సాలిస్ (రహ్మ) గారికి ఈ విషయము తెలిసినప్పుడు ఆ అధికారిని తొలగించి ఆర్థిక విషయముల అవగాహన లేని వ్యక్తిని ఆ కార్యముపై నియమించిరి. ఇది అల్లాహ్ తఆలా కార్యము అయినందున, వర్తమాన ఖలీఫాతో అల్లాహ్ తఆలాకు సంబంధమున్నందున ఏమియును తెలియని క్రొత్తగా నియమితుడైన ఆ అధికారి పనిలో గతంలో ఎన్నడు ఊహించనంత శుభములు కల్గెను.

పదవి దారులకు అల్లాహ్ తఆలా అవకాశము కల్పించును. ఉద్యోగులకు అల్లాహ్ తఆలా అవకాశము కల్పించును. జమాఅత్, ధర్మ సేవ చేసి అల్లాహ్ తఆలా శుభములకు వారసులగుటకు అల్లాహ్ తఆలా జీవిత సమర్పితులకు అవకాశము కల్పించును. వాస్తవానికి ఈ పనులను అల్లాహ్ తఆలా స్వయముగా చేస్తున్నాడు. ఇది అతని వాగ్దానము. కనుక నా అనుభవము, నా వివేకం వలనే జమాఅత్ పనులను కొనసాగుచున్నవనే ఆలోచన ఎవరికి కలుగకూడదు. జమాఅత్ పనులను అల్లాహ్ తాలా స్వయంగా నిర్వహిస్తున్నాడు. మనము ఎంత బలహీనుల మనగా ఒకవేళ మనము ఏదేని ఒక ప్రాపంచిక కార్యమును చేపట్ట దలచినచో, మనము దానిని చేపట్టలేక పోవుదుము. ఆయా కార్యములలో ఉత్తమ ఫలితాలు ఏ మాత్రం లభించవు. కాని ధార్మిక కార్యకలాపాలలో అల్లాహ్ తాలా మన బలహీనతలను కప్పిపుచ్చుతు, దైవదూతల ద్వారా మనకు సహాయంను అందిస్తున్నాడు.

ప్రచార కార్యక్రమాలు గలవు. ఈ కార్య నిర్వాహణకై అల్లాహ్ తాలా ఈ పాశ్చాత్య దేశాలలో పుట్టి, పెరిగిన నవ యువకులను అందించినాడు. వారు స్వయంగా ధార్మిక విద్యను నేర్చుకొని, అహ్మదీయ్య వ్యతిరేక శక్తుల నోటి మాటలను మూసివేస్తున్నారు. మానవుని మేదస్సు కూడ ఆశ్చర్యమునకు గురి అయ్యే విధముగా వారికి సమాధానాలు ఇస్తున్నారు. ఇంతటి ఘాటైన సమాధానాలతో మరో మార్గం లభించని వ్యతిరేకులు ఇలాంటి నవ యువకుల మధ్య నుండి పారిపోవుచున్నారు. కావున పదవి దారులు ధార్మిక సేవను తమ భాగ్యముగా భావించవలెను. అంతేగాక ఏదేని తమ ప్రత్యేకతల వలన వారికి ఈ అవకాశం లభించలేదని గుర్తించాలి.

చిరునవ్వు, సత్ప్రవర్తనతో వ్యవహరించు మరో లక్షణము కూడ పదవి దారులకు యుండవలెను. అల్లాహ్ తఆలా ఇట్లనెను. وَقُوْلُوْا لِلنَّاسِ حُسْنًا (అల్ బఖరహ్:84) అనగా సోదర మానవులతో దయతో పలుకరించుము. ఇది కూడ ఒక ప్రాథమిక గుణము. పదవి దారులలో ఈ గుణము అధికముగా యుండవలెను. తమతో పని చేయువారితో, తమ క్రింది సిబ్బందితో మాట్లాడినప్పుడు లేదా ఇతరులతో మాట్లాడినప్పుడు తమ ఉన్నత సద్గుణములు వెలువడునట్లు చూసుకోవలెను. కొన్ని సందర్భాలలో నిర్వాహణ అధికారులకు కఠినంగా వ్యవహరించ వలసి వస్తుంది. కాని ఈ పరిస్థితిని కేవలం అనివార్య సమయాలలోనే వినియోగించాలి. ఒకవేళ పదవి దారులు మేము మీ శ్రేయస్సు కోరు వారమేనని ప్రజలకు ప్రేమతో నచ్చజెప్పి, వారిలో ఆలోచనలను కల్గింప జేసినచో 99% ప్రజలు తప్పకుండా వారిని అర్థం చేసుకుంటారు. వారు జమాఅత్‌తో అనుసంధానమైనందున వారు జమాఅత్‌కు సేవ చేయుటకు ముందుకు వస్తున్నారు. కాని ప్రజలలో అవగాహన కల్పించుట లేదా మన పదవి దారుల మన శ్రేయస్సు కొరకే శ్రమిస్తున్నారనే భావన కల్గింప జేయుట అన్నింటి కన్న ముఖ్యమైన, ప్రాథమిక విషయం. ప్రజలతో సున్నితంగా వ్యవహరించ వలెను. ఏవరితోనైన ఏదైన పొరపాటు జరిగినప్పుడు వారికి వారి పొరపాటును సరిదిద్దుకునే అవకాశం కల్పించకుండా వారిని శిక్షించకూడదు. పదే పదే పొరపాట్లు చేయువారిని, తమ తప్పులను సరి దిద్దుకొనుటకు ప్రయత్నించని వారిని, చిన్న చిన్న విషయాలకే తగువులాడు వారిని శిక్షించాలి. అందుకు ముందుగా వారి గురించి పూర్తిగా తెలుసుకోవాలి. అంతేగాకా ఈ కఠినత్వంలో తమ స్వప్రయోజనాలను ఉండకూడదు. కేవలం వారి సంస్కరణయే లక్ష్యమై ఉండాలి. ఆఁ హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం తాను నియమించిన యమన్ గవర్నరులను ఉద్దేశించి ఇట్లు ఉపదేశించిరి. "ప్రజలకు సౌకర్యములను కల్పించుము. కష్టములను కలిగించకుము. ప్రేమ, ఆప్యాయతలను వ్యాపింప జేయుము. ద్వేషమును సృష్టించకుము".

(మస్నద్ అహ్మద్ బిన్ అహ్మంబల్ ఎసంపుటి6, పుట 638. హదీస్ 19935)

ఇది ఎటువంటి ఉపదేశమనగా పదవిదారుల, జమాఅత్ సభ్యుల మధ్య కూడ సంబంధములలో సౌందర్యమును ఏర్పాటు చేయును. దీని ఫలితముగా పరస్పరము జమాఅత్ సభ్యులలో కూడ ఒకరు మరొకరి భావములను గుర్తించే స్ఫూర్తి ఏర్పడును.

కావున పదవి దారులు మరియు ప్రత్యేకించి అమీర్‌లు, సదర్‌లు, శిక్షణా శాఖ, న్యాయ శాఖ అధికారులు మొ॥ వారందరి ప్రాథమిక భాధ్యత ఏమిటనగా ప్రజలకు సౌకర్యములను కల్పించుటకు ప్రయత్నించాలి. ఈ సౌకర్యాలు కూడ అల్లాహ్ తాలా ఆదేశాలకు అనుగుణంగా కల్పించుటకు మాత్రమే ప్రయత్నించాలి. ప్రపంచీకుల వలే అల్లాహ్ తాలా ఆదేశాలను విస్మరించి సౌకర్యములను కల్పించుటకై ప్రయత్నించ కూడదు. మనము అల్లాహ్ తాలా ప్రీతిని ఆశించుతు, అతని భక్తుల హక్కులను నెరవేర్చుతు, తమ వాగ్దానాలను, తమ న్యాసములను నెరవేర్చుటకై ఎల్లప్పుడు కృషి చేయవలెను.

నేను ముందే తెల్పినట్లు పదవి దారులందరు నియమ, నిబంధనలను క్షుణ్ణంగా అవగాహాన చేసుకొని తమ శాఖల భాధ్యతలను గూర్చి తెలుసుకోవలెను. ప్రతి ఒక్కరికి తమ పరిది తెలిసి ఉండాలి. కొందరు పదవి దారులకు వారి హద్దులు ఎంత వరకు గలవో వారికే తెలియకుండును. ఒక శాఖ వారు తమ అవగాహన లేమితో మరో శాఖకు చెందిన కార్యచరణను రూపొందుచుకొందురు. లేదా అతి సూక్ష్మమైన అంశాలను గూర్చిన అవగాహలేమి వలన కూడ కొన్ని శాఖలు ఒకే కార్యచరణను ఆచరించెదరు. ఇలా జరుగకుండా తగిన జాగ్రతలు తీసుకోవాలి.

కొన్ని రోజుల క్రితం యు.కే కార్యవర్గపు సమావేశంలో నేను పాల్గొన్నాను. ఇరు శాఖలతో పోలికలు గల అతి సూక్ష్మఅంశాలను అర్థం చేసుకోనందునే వారిలో వాదోపవాదాలు కొనసాగుచున్నాయని, నేను గ్రహించాను. ఒకవేళ నియమావళిని అధ్యాయనం చేసినచో ఇలా అవగాహన లేమితో సమయంను వృదా చేసుకునే వారు కాదు. ఉదా॥ ప్రచార శాఖ భాధ్యతలు ప్రచారమునకై బృంధాలను ఏర్పాటు చేయడం, సత్సాంబంధాలు నెలకొల్పడం. సత్సాంబంధాలతోనే ప్రచారం ముందుకు సాగుతుంది. అదే విధముగా ఉమూరే ఖారిజ (బహిరంగ వ్యవవహారాల శాఖ) వారు కూడ సత్సాంబంధాలను నెలకొల్పి జమాఅత్ పరిచయాలను విస్తరింపవలసి ఉంటుంది. వారి రువురి పరిదులు వేరు వేరుగా ఉండును. ఒకరు ప్రచారం కొరకు కార్యాచరణను రూపొందించవలసి యుండగా, మరొకరు ప్రజలతో సత్సాంబంధాలను నెలకొల్పుటకు, సన్నిహిత్యంను పెంచుటకు కార్యచరణను ఆచరించాలి. జమాఅత్ పరిచయాన్ని విస్తరింప జేస్తు, ప్రజలను ధార్మిక విధానాలపై నడిపింప జేయుటయే ఇరు శాఖల ముఖ్యోద్దేశము. తద్వారా ప్రజలను మనము అల్లాహ్ సన్నిదిలో చేరవేసి, వారి ఇహ, పర లోకములను చక్కదిద్దుటకు ప్రయత్నిస్తు ప్రపంచ శాంతిని నెలకొల్పుటకు ప్రయత్నించిన వారమగుదుము. ప్రపంచ బిరుదులు పొందడం మన లక్ష్యము కాదు, కాకూడదు. అల్లాహ్ తాలాను సంతోషపర్చుట, అతని ప్రీతిని పొందుటయే మన ముఖ్య

లక్ష్యము కావలెను. కావున శాఖలు పరస్పరం సహకరించు కుంటు తమ కార్యకలాపాలను నిర్వహించినచో ఎన్నో రెట్లు అధిక ఫలితాలను మనము పొందవచ్చును.

మరల కొన్ని ప్రాంతాలలో వారి శాఖల మధ్య సమన్వయంగా బడ్జెట్‌ను కేటాయించలేదనే విమర్శనలు వస్తుంటాయి. కార్య వర్గ సమావేశంలో కేటాయించిన బడ్జెట్ ఆధారంగానే ఆయా శాఖలకు నిధులను కేటాయించాలి. వాటిని ఖర్చు చేయు అధికారము ఆయా శాఖల కార్యదర్శులకు ఉంటుంది. ఆర్థిక శాఖకు చెందిన కార్యదర్శి ప్రణాళిక కూడ కార్యవర్గ సమావేశంలో చర్చించిన పిదపయే అందుకు తగిన విధముగా ఇతర శాఖల వారు ఖర్చులు చేయాలి. మరియు వివిద శాఖలు తలపెట్టిన కార్యములను ప్రతి కార్యవర్గ సమావేశాలలో తప్పకుండా చర్చించాలి. నిర్ధేశిత ప్రణాళికలలో ఏదేని మార్పులు చేయదలచినచో, లేదా మిక్కిలి ప్రయోజనాల దృష్ట్య కార్యక్రమాలలో మార్పులు చేయదలచినచో ఆయా కార్యక్రమాలపై మరల పు:న పరిశీలన జరుపవలెను.

కేంద్రము నుండి అందిన ఆదేశములు లేదా సర్కులర్‌లను వెంటనే స్వయముగా ఆచరించి, జమాఅత్‌ల ద్వారా ఆచరింపజేయుట అమీర్లు, సదర్లు, కార్యదర్శుల ముఖ్య కర్తవ్యము. కేంద్ర ఆదేశములను పూర్తిగా ఆచరించడం లేదని కొన్ని జమాఅత్‌ల గురించి పిర్యాదులు అందుతున్నాతాయి. ఒకవేళ ఏదైన ఆదేశములో తమ ప్రాంతీయ, లేదా జాతీయ స్థాయిలో ఏదైన అభ్యంతరం ఏర్పడుచున్నచో దానిని వివరిస్తు అందులో మార్పుల కోసం మరల కేంద్రమునకు వెంటనే దరఖాస్తు చేసుకోవలెను. ఈ కర్తవ్యం అమీర్ లేదా సదర్ జమాఅత్ దని వారు గుర్తుంచుకోవాలి. తమ తెలివిని ఉపయోగిస్తు ఆ ఆదేశమును ప్రక్కకు పెట్టడం లేదా దానిని పాటించకపోవడం, కేంద్రమునకు కనీసం సమాచారం అందించకపోవడం ఏమాత్రం సమంజసం కాదు. ఇలా చేసినచో ఈ చర్యను ఉల్లంఘనగా పరిగణిస్తు ఆయా జమాఅత్ సదర్ లేదా అమీర్ పై క్రమశిక్షణ చర్చలు తీసుకోవలసి ఉంటుంది.

వసియ్యత్ చేసిన వారి గురించి నేను చెప్పదలచిన విషయమేమనగా తమ చందాను సక్రమంగా చెల్లించుట దానిని భద్రపరచుట మూసి బాధ్యత. కాని మూసీల లెక్కలను పూర్తి చేయుట కేంద్ర కార్యాలయ లేదా సంబంధిత కార్యదర్శుల కర్తవ్యము. వారి చందా స్థితిగతుల గురించి అవసరమొచ్చినప్పుడు వారికి గుర్తు చేస్తుండవలెను. జాతీయ స్థాయి అధికారులు ప్రాంతీయ స్థాయిలో గల జమాఅత్‌ల కార్యదర్శులను ప్రోత్సహించాలి. ప్రతి మూసి వారికి అందుబాటులో ఉండునట్లు ప్రణాళికలు రూపొందించుకోవాలి. కొన్ని సందర్భాలలో కొందరు మూసీలను గూర్చి నివేదికలు సమర్పించ వలసినదిగా కోరినప్పుడు, వారు తమ నివేదికలో ఫలాన మూసి ఇన్ని సంవత్సరాలుగా చందా వసియ్యత్ చెల్లించడం లేదని సమర్పిస్తారు. చందా చెల్లించనప్పుడు అతడు మూసి ఎలా అవుతాడని ప్రశ్నించినచో, పరిశీలించి పిదప ఇందులో మూసి పొరపాటు ఏమియు లేదు, అతడు క్రమం తప్పకుండా చందా చెల్లిస్తున్నాడు, కాని రికార్డు సిద్ధము చేయువారు సమగ్ర విషయములను పొందుపర్చనందున నివేదికలో పొరపాట్లు జరిగినవని సమాధానం ఇచ్చెదరు. ఒకవైపు ఇలాంటి నివేదికలు మూసిలను అనవసరంగా ఇబ్బందులకు గురిచేయగా, మరో వైపు జమాఅత్ వ్యవస్థ బలహీనతలు కూడ వీటి వలన బహిర్గతమతుంటాయి. నేటి కాలంలో లెక్కలను భద్రపర్చు చాలా నూతనమైన సాధనాలు అందుబాటులో గలవు. కంప్యూటర్స్ కూడ ఉన్నాయి, లెక్కలలో పొరపాట్లు ఉండకూడదు. ప్రతి దేశపు వసియ్యత్ కార్యదర్శి, ఆర్థిక కార్యదర్శి ఇరువురు తమ శాఖలకు చెందిన ప్రతి ఒక్క జమాఅత్ కార్యదర్శులను ఉత్సాహ వంతులుగా తీర్చి దిద్దవలెను. అదే విధముగా అమీర్‌లు, సదర్‌లు సమయాను కూలంగా వీరిపై దృష్టిని క్రేంద్రికరించాలి. కేవలం చందా ప్రోగు చేసి, కేంద్రానికి నివేదికను పంపించడమే వారి భాధ్యత కాదు. వారు వ్యవస్థపైన పూర్తి విశ్వాసాన్ని కల్పించుతు, కేంద్రీయ, ప్రాంతీయ జమాఅత్‌ల మధ్య సత్సాంబంధాలు నెల కొల్పి పటిష్టతను కల్పించుట కూడ సదర్ మరియు అమీర్‌ల భాధ్యతయే.

ముబల్లిఘీన్లు, మురబ్బీల గురించి కూడ నేనొక విషయము చెప్పదలచితిని. కొన్ని చోట్ల మురబ్బీల, ముబల్లిఘీన్ల మీటింగులు క్రమం తప్పకుండా జరగడం లేవు. ఈ మీటింగులు క్రమం తప్పకుండా నిర్వహించు బాధ్యత ముబల్లిఘ్ ఇన్‌చార్జులది. జమాఅత్ సంస్కరణ, ప్రచార కార్యములను కూడ పరిశీలించవలెను. ప్రయోజన కరమైన పనులను గురించి చర్చించుకోవాలి. ఇతరులను కూడ ఆ విధాలను అనుసరించునట్లు ప్రోత్సాహించాలి. అదేవిధముగా జమాఅత్ కార్యదర్శులు జమాఅత్‌లకు ఆదేశించిన విషయములు, కేంద్ర ఆదేశము ప్రకారము జమాఅత్‌లకు పంపే విషయముల గూర్చి కూడ నివేదిక పంపవలెను. ఈ విషయములో కార్యదర్శులు ఉత్సాహవంతులుగా లేని ప్రతి జమాఅత్‌లో ఎంత పని జరగినదో మురబ్బీలు గమనించవలెను. ప్రత్యేకముగా ప్రచారము, సంస్కరణ, ఆర్థిక కార్యదర్శులు క్రియాశీలకంగా లేని చోట మురబ్బీలు, ముబల్లిఘీన్లు వారికి శ్రద్ధ కలిగించవలెను.

అల్లాహ్ తఆలా రాబోవు మూడు సంవత్సరముల కొరకు తమకు సేవ చేయు అవకాశము కలిగించినందున అధికాధికముగా పని చేయు అనుగ్రహము లభించుటకు పదవిదారులందరు దుఆ చేయవలెను. తమ ప్రతి మాట, కర్మతో జమాఅత్‌లో ఆదర్శముగా నిలుచు వారగుదురు గాక! (ఆమీన్)

జు:మఆ నమాజ్ తదుపరి నేను గౌ॥ రాజకుమార్తె గారైన తాహిరా సిద్ధిఖా భర్త గౌ॥ రాజకుమారులైన మిర్జా మునీర్ అహ్మద్ గారి పరోక్ష జనాజ నమాజ్‌ను చదువించెదను. వీరు జులై 13, 2016వ తేదిన సాయంకాలం 6 గంటల ప్రాంతములో పరమపదించిరి. "ఇన్నాలిల్లాహి వ ఇన్నాఇలైహి రాజివూన్". వీరు నవాబ్ అబ్దుల్లాహ్ ఖాన్ మరియు నవాబ్ అమతుల్ హఫీజ్ భేగం దంపతులకు జన్మించిరి. వీరు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారి (కుమార్తె కూతురు) మనవరాలు. మరియు హజ్రత్ మిర్జా బషీర్ అహ్మద్ గారి కోడలు. అల్లాహ్ తాలా దయ వలన వీరు వసియ్యత్ వ్యవస్థలో సభ్యత్వం పొందియుండిరి. వీరు 95 సంవత్సరములు జీవించిరి. ఖాదియాన్‌లో 10 వతరగతి వరకు విద్యనభ్యసించిరి. హజ్రత్ అమ్మజాన్ (ర) గారు వీరిని తమ కుమార్తెను చేసుకొనిరి. వీరి పట్ల హజ్రత్ అమ్మాజాన్ గారు అమితమైన ప్రేమాభిమాలను కురిపించేవారు. వీరు తమ భర్త గారైన గౌ॥ రాజకుమారులైన మిర్జా మునీర్ అహ్మద్ గారితో జెహలంలో జీవనం కొనసాగించిరి. అచట వారికి ఒక చిప్ బోర్డు ప్యాక్టరి ఉండేది, కాని కొద్ది రోజుల క్రితమే అహ్మదియ్య వ్యతిరేకులు ఆ ప్యాక్టరిని తగులబెట్టిరి. వీరు ఆ ప్రాంతములో సదర్ లజ్‌నగా కూడ భాధ్యతలను నిర్వహించిరి. ఆ తరువాత కాలం1974లో జమాఅత్‌కు వ్యతిరేకంగా ప్రారంభమైన భయానక స్థితులలో జెహలం జమాఅత్ సభ్యుల కుటుంభాలు ఈ చిప్ బోర్డు ప్యాక్టరిలోనే తలదాచుకున్నాయి. ఆ పరిస్థితులలో వీరు అక్కడికి విచ్చేసిన సభ్యులందరికి చాలా ఉత్తమముగా అతిథి మర్యాధలు చేసిరి. వీరికి ఇరువురు కుమారులు, ఒక కుమార్తె గలరు. వీరి కూతురు రాజ కుమార్తె అయిన గౌ॥ అమతుల్ హసీబ్ గారు హజ్రత్ మిర్జా నాసిర్ అహ్మద్ మూడవ ఉత్తరాధికారి గారి కుమారుడైన గౌ॥ మిర్జా అనస్ అహ్మద్ గారి శ్రీమతి. వీరి కుమారుడి నామము మిర్జా నసీర్ అహ్మద్ కాగా, వీరు జెహలంనకు అమీర్‌గా కూడ భాధ్యతలను నిర్వహించే వారు, కాని ప్రస్థుతం వారి ప్యాక్టరి తగులబడిపోవడం వలన వారు జెహలంను వీడిరి. రెండవ కుమారుడు మిర్జా సఫీర్ అహ్మద్ గారు నాలుగవ ఖలీఫాగారి అల్లుడు. క్రీ॥ శే॥ వారు చాలా సుగుణాలు గల వారు. ఎల్లప్పుడు చిరునవ్వులు చిందిస్తుండేవారు. అందరితో ఇట్టె కలసిపోయేవారు. సహన శీలురు, కృతజ్ఞులు, దుంఆలు చేయువారు, తహజ్జుద్ సల్పువారు, ప్రార్ధనలలో నమగ్నమయ్యేవారు. ఖిలాఫత్‌తో కూడ అభిమానంను గలవారు, ఆర్థిక ప్రోత్సాహకాలలో ఎల్లప్పుడు ముందుండేవారు. అతిథి మర్యాధలు వారి ప్రత్యేక లక్షణం. జమాఅత్ వ్యవస్థ, జమాఅత్ యొక్క పరంపరను ఎల్లప్పుడు గౌరవించేవారు. ఖిలాపత్ వ్యవస్థకు భిన్నంగా ఒక్క అక్షరమును కూడ వినేవారు కాదు. ఎవరైన ఖిలాఫత్ వ్యవస్థ, ఖిలాఫత్‌కు వ్యతిరేకంగా ఏమైన సంభాషించ దలచుకున్నచో వెంటనే వారిని అడ్డుకునేవారు. నేను తెల్పినట్లు హజ్రత్ అమ్మజాన్ గారు వీరిని తమ కుమార్తెగా స్వీకరించినందున వీరి వివాహ సమయంలో హజ్రత్ అమ్మజాన్ గారు కానుకల రూపంలో చాలా సామాగ్రిని ఇచ్చిరి, ఆ సామాగ్రిపై అమ్మజాన్ గారి నామము కూడ గలదు.

అల్లాహ్ తాలా వీరికి ఉన్నత స్థానమును ప్రసాధించును గాకా! వీరిపై తన కరుణను కురిపించుతు వీరికి తన అనుగ్రహంను ప్రాధించును గాకా! మరియు వీరి సంతానంనకు కూడా వీరి సత్కార్యములను కొనసాగించు భాగ్యమును కల్పించుతు ఖిలాఫతే అహ్మదియ్యతో ఎల్లప్పుడు సత్సాంబంధాలను కొనసాగించునట్లు చేయును గాకా!. (ఆమీన్)

**సర్వమును తమ పోషకునికి సమర్పించు ఇబ్రాహీమ్ (అ) దుఆ**


హజ్రత్ ఇబ్రాహీమ్ అలైహిస్సలాం గారి ఈ దుఆను పవిత్ర ఖుర్‌ఆన్‌లో ప్రస్తావించే కంటే ముందు విశ్వాసులు హజ్రత్ ఇబ్రాహీమ్ (అ) ను ఆదర్శముగా తీసుకోవాలని సూచించడమైనది.

رَبَّنَا عَلَيْكَ تَوَكَّلْنَا وَإِلَيْكَ أَنَبْنَا وَإِلَيْكَ الْمَصِيرُ

"ఓ మా పోషకుడా! నిన్నే మేము నమ్ముకున్నాము. నీ వైపునకే మేము మోకరిల్లుదుము. నీ వైపునకే తిరిగి పోవలసి యున్నది.

(అల్ ముమ్తహినహ్:5)

దుఆలు కోరుచు: సేఠ్ ముహమ్మద్ బషీరుద్దీన్ జమాఅత్ మాజీ రాష్ట్రాధ్యక్షులు ఆం.ప్ర.
మరియు కుటుంబీకులు: హైద్రాబదాద్

ప్రొ॥ ముహమ్మద్ సలీమ్
9949356387
9949146660
Love for All Hatred for None

మస్రూర్ హొటల్
టీ, టిఫిన్, మీల్స్, చికెన్ బిర్యాని, ఫాస్టు ఫుడ్ లభించును.
నాయుడు పెట్రోల్ పంపు, ఖమ్మం రోడ్, వరంగల్, తెలంగాణ
అన్ని కంపెనీల సెల్ రిచార్జ్‌లు చేయబడును.

(2 వ పేజి తరువాయి)

అల్లాహ్ తాలా మన ప్రియ ప్రవక్తను గూర్చి పవిత్ర ఖుర్‌ఆన్‌లో **"వల్లాహు యా'సిముక మినన్నాస్"** (అల్ మాయదా:68) అని తెలిపెను, అనగా అల్లాహ్ నిన్ను శత్రువుల నుండి కాపాడును. వాస్తవానికి ప్రజలు ఎన్నో రకాల కష్టాలను కల్గించిరి, స్వస్థలం నుండి వెల్లగొట్టిరి, దంతాలను విరగగొట్టిరి, వ్రేలుకు గాయం చేసిరి, ఖడ్గముతో వారి నుదిటిపై ఎన్నో గాయాలను చేసినప్పటికి ఆ భవిష్యవాణిలో ఎలాంటి అనుమానంనకు తావు లేకుండెను. ఎందుకనగా మార్గభ్రష్టుల దాడుల ముఖ్యోద్దేశం కేవలం మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం గారిని గాయ పర్చడమో లేదా వారి దంతాలను విరగ గొట్టడమో కాదు, వారి ముఖ్యోద్దేశం కేవలం మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లంను హత మార్చడం, కావున అల్లాహ్ తాలా మార్గ భ్రష్టుల కుట్రల నుండి మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం గారిని కాపాడిరి.

(సత్ బచన్, రూహాని ఖజాయిన్, సంపుటి 10, పుట 301, అనుబంధము)

మరో చోట వారు అలైహిస్సలాం గారు మరల ఇలా తెల్పిరి: హజ్రత్ ముహమ్మద్ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఇతరుల హస్తముల ద్వారా హతమవకపోవడం అనునదే ఒక గొప్ప అద్భుతం, మరియు ఖుర్ ఆన్ గ్రంధపు సత్యతకు అతి పెద్ద నిదర్శనం. ఎందుకనగా ఖుర్‌ఆన్ గ్రంధములోని భవిష్యవాణి **"వల్లాహు యా'సిముక మినన్నాస్"** (అల్ మాఇదా,68) మరియు పూర్వపు గ్రంధాలలో గల భవిష్యవాణులన్నింటిలో **"అంతిమ ప్రవక్త ఎవరి హస్తములతో హతము కాడు"** అనే భవిష్యవాణి గలదు.

(మల్ఫూజాత్, సంపుటి 8, పుట 11, ఎడిషన్ 1985, ప్రచురణ లండన్)

కావున ఇబ్రాహీం అలైహిస్సలాంను తాత్కలికంగా మంటలో వేయగా, ఆ మంట చల్లారినందున మూఢ నమ్మకంతో ఆ విగ్రహ ఆరాధకులు మరల మంటను రాజేయలేదు. కాని హజ్రత్ ముహమ్మద్ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లంనకు వ్యతిరేకంగా సంవత్సరములకు సంవత్సరములు శత్రుత్వపు మంటను రాజేస్తు నే యుండిరి. మీరు ప్రయత్నించిన కూడ విజయం సాధించలేరని అల్లాహ్ తాలా ప్రకటించినట్లు చివరికి వారు అపజయమునే పొందిరి. అందుకే ఒక చాలెంజ్ ఎదురైనప్పటికి కూడ ఆ చాలెంజ్‌ను ఎదుర్కొనక పోవడమనునది చాలెంజ్ చేయువారి విజయాన్ని సూచిస్తుంది. అంతేగాక దీని ద్వారా ఆ భవిష్యవాణి ఘనత బహిర్గత మవుతుంది. అంతేగాక హజ్రత్ ఇబ్రాహీం అలైహిస్సలాంనకు వ్యతిరేకంగా మంటను వారి కుటుంబీకులు లేదా వారి తెగవారు మాత్రమే రాజేసిరి, కాని హజ్రత్ ముహమ్మద్ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లంనకు వ్యతిరేకంగా రాజేసిన మంటలు కేవలం వారి కుటుంబీకులు మరియు వారి తెగల వారు మాత్రమే గాకుండ ప్రపంచపు నలుమూలలలో ఏయే ఏయే చోట్ల, ఏయే ఏయే జతి ప్రజలకు ఇస్లాం సందేశము అందినదో ఆయా ప్రాంతముల, ఆయా జాతుల వారందరి నుండి ఆ మంటలు రాజేయబడినవి. అంతేగాకుండ నేటికి ఆ అసూయతో కూడిన మంటలను రాజేయుచున్నారు. తద్వారా ఏదో ఒక విధముగా వారి కీర్తి ప్రతిష్టలకు చెడు పేరు తలపెట్టవలెను, లేదా ఏదో ఒక విధముగా చెడు తలవంపులు కల్గిన ధర్మముల వలే ఇస్లాం ధర్మమును కూడ తలవంపులు తీసుకురావలెయును, లేదా ఆ ధర్మము దాని ప్రాథమిక సిద్ధాంతాలపైన లేని ధర్మముగా చిత్రీకరించవలెయును, లేదా ఇస్లాం ధర్మమునకు ఎలాంటి ప్రాముఖ్యత లేదని నిరూపించుట వంటి లక్ష్యమే వారి అసూయ వెనుక దాగియున్నది. కాని శత్రువులు ఏనాడు వారు అనుకున్నది సాధించలేరని అల్లాహ్ తాలా వాగ్దానం మరియు అతని చాలెంజ్ గలదు. ఎందుకనగా అల్లాహ్ తాలా హజ్రత్ ముహమ్మద్ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం స్వచ్ఛమైన దాసుని ద్వారా మరల ఆ మహా ప్రవక్త గారి సందేశమును ప్రపంచ నలుమూలలకు చాటింపజేసి ఇస్లాంను విజయవంతము చేయును. (ఇన్షా అల్లాహ్)

హజ్రత్ మసీహ్ మౌఊద్ అలైహిస్సలాం గారు మరల ఇలా తెల్పిరి: దైవ ఏకత్వంను స్థాపించుట కొరకు హజ్రత్ ఇబ్రాహీం అలైహిస్సలాం గారు తమ ఆవేశాలను, తన భార్య, పిల్లలను కూడ త్యాగం చేసిరి. వారిని అన్నపానీయాలు లభించని మక్కా ప్రాంతంలో వదిలివచ్చిరి. తద్వారా ప్రపంచములో దైవ ఏకత్వమును మరొకసారి వ్యాపింపజేయుటకు, చెరిగిపోయిన దేవుని ప్రధమ గృహ పునాదులను మరల నిర్మించుటకై అల్లాహ్ తాలా ఆదేశానుసారం వారిని అచట వదిలి రావలసి వచ్చినది. అందుకొరకే హజ్రత్ ఇబ్రాహీం మరియు హజ్రత్ ఇస్మాయిల్ అలైహిస్సలాములు ఖానా కాబాను పునఃనిర్మించుచు చేసిన దు:ఆను గూర్చి అల్లాహ్ తాలా ఖుర్‌ఆన్ గ్రంధములో ఈ విధముగా తెల్పెను. **"ఇజ్ యర్ఫవూ ఇబ్రాహీముల్ ఖవాఇద మినల్ బైతితి వ ఇస్మాయీల్ రబ్బనా తఖబ్బల్ మిన్నా ఇన్నక అంతస్సమీఉల్ అలీమ్"** (అల్ బఖరహ్:128) హజ్రత్ ఇబ్రాహీం అలైహిస్సలాం ఆ గృహ పునాదులను పునఃనిర్మించునప్పుడు హజ్రత్ ఇస్మాయీల్ అలైహిస్సలాం గార్లు ఈ విధముగా దు:ఆ చేసిరి: **"ఓ మా సంరక్షకుడా! మా నుండి స్వీకరించుము. నిశ్చయముగా నీవే సర్వ శ్రవణ సమర్ధుడవు, సర్వజ్ఞుడవు."** మరల వారు ఇలా కూడ దు:ఆ చేసిరి. **"రబ్బనా వజ్‌అల్‌నా ముస్లిమైని లక వమిన్ జుర్రియతినా ఉమ్మతమ్ముస్లిమతల్లక వ అరినా మనాసికనా వతుబ్ అలైనా ఇన్నక అంత తవ్వాబుర్రహీం"** (అల్ బఖరహ్:129) **"ఓ మా సంరక్షకుడా! మమ్ము నీ వినయవిధేయతలు కల్గిన ఇరు భక్తులుగా తీర్చిదిద్దుము, మరల మా సంతానం నుండి నీ వినయ విధేయతను కల్గిన సమాజంను సృష్టించుము, మాకు నిన్ను ఆరాధించు, నీకై త్యాగములు చేయు విధానములను నేర్పుము. మా ప్రాయశ్చితమును స్వీకరించుచు మాపై నీ దయను కురిపించుము. నిశ్చయముగా నీవే పాపములన్నింటిని క్షమించు వాడవు, పదే పదే కరుణించేవాడవు."**

మొత్తమునకు వారి దు:ఆ స్వీకరించబడినది. వారి సంతానంలో అనేకులు విధేయత గలవారు జన్మించిరి. ఎంతటి విధేయత అనగా వారిరువురి సంతానంలో అందరికన్న అధికమైన స్థాయిని చేరుకొనిన విధేయుడు కూడ అనగా హజ్రత్ ముహమ్మద్ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం జన్మించిరి. వారి ద్వారానే ప్రార్ధనలు, త్యాగాలను నెరవేర్చు విధానాలను నేర్చుకొంటిమి. ఎవరైతే హజ్రత్ ముహమ్మద్ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లంతో చేసిన వాగ్దానమును నెరవేర్చుకొనుటకు సిద్ధులైనారో వారు దైవేకత్వంను స్థాపించుటకు, మరియు విగ్రహాల నుండి ఖానా కాబాను పరిశుద్ధ పర్చుటకు వారి ప్రాణాలను సైతం లెక్కచేయకపోయిరి. అంతేగాకా ఏకేశ్వరుని ఆరాధన కొరకు మరియు ప్రార్ధనల కొరకు వారు తమ రాత్రుల నిద్రను కూడ లెక్క చేయకుండ అల్లాహ్ తాలాతో తమ స్వచ్ఛమైన అనుబంధాన్ని ఏర్పర్చుకొనిరి. కాని ఈ ఏకేశ్వర ఆరాధనను మరియు ఏకేశ్వరత్వమును సుస్థిరపర్చాలనే ఉత్సాహాన్ని కేవలం వారు హజ్రత్ ముహమ్మద్ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం గారి ద్వారనే నేర్చుకొనిరి. కేవలం హజ్రత్ ముహమ్మద్ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం గారి శిక్షణ మరియు దు:ఆలే వారిని దైవభక్తులుగా మార్చి ఒక విప్లవంను సృష్టించుటకు మూలామైనవి. ఆ విధముగా హజ్రత్ ముహమ్మద్ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం దు:ఆల ఫలితముగా ఆ అనాగరికులు దైవభక్తులుగా మారడం, మరియు ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం గారి అవతరణకు పూర్వం నుండే ఏకేశ్వర ఆరాధనకు బదులు వందల సంఖ్యల విగ్రహాలకు నెలవైన ఖానా కాబాను విగ్రహాల నుండి పరిశుద్ధపరచడం. మరియు **"జా అల్ హక్కు వ జహకల్ బాతిల్ ఇన్నల్ బాతిల కాన జహూఖా"** (బనీ ఇస్రాయిల్: 82) అనగా **"సత్యము వచ్చినది, అసత్యము పారిపోయినది. అసత్యము పారిపోవలసినదే"** అనే నినాదాలు చేస్తు, దానిని ప్రకటిస్తు ఒక్కొక్క విగ్రహాన్ని ముక్కలు ముక్కలు చేస్తు ఖానా కాబాను ప్రళయకాలం వరకు ఏకేశ్వర ఆరాధన కొరకు నిలయముగా మలిచిరి. మరియు ఏవిధముగానైతే హజ్రత్ ఇబ్రాహీం అలైహిస్సలాం తన భావాలను, మరియు తన సంతానంను త్యాగము చేస్తు ఖానా కాబాను నిర్మించిరో అదే విధముగా మహా ప్రవక్త సల్లల్లాహు అలైహివసల్లం విగ్రహాలను ముక్కలు ముక్కలు చేసి ఎల్లప్పటికి ఖానా కాబాను ఏకేశ్వరుని ఆరాధనకు ప్రధాన కేంద్రముగా తీర్చిదిద్దిరి. అందువలనే ఆ మహా ప్రవక్త సల్లల్లాహు అలైహివసల్లంను ప్రపంచమునంతయు ఖానా కాబా వైపునకు మోకరిల్లువారిగా చేసిన మహోన్నతుడిగా పేర్కొనడం జరుగుచున్నది. ఇందుకొరకు వారు చాలా పెద్ద పెద్ద త్యాగాలు కూడ చేసిరి. హజ్రత్ మసీహ్ మౌఊద్ అలైహిస్సలాం తెల్పినట్లు హజ్రత్ ఇబ్రాహీం అలైహిస్సలాం దేవుని వైపు మోకరిల్లుటకు పునాదులు వేయగా, మన ప్రవక్త హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహివసల్లం ఆ పునాదులను పూర్తి చేసిరి. ఇకపై ఎల్లప్పటికి ఈ ఖానా కాబాయే ఏకేశ్వరత్వపు నిదర్శనముగా నిలుచును. ఏకేశ్వర ఆరాధనకై హజ్రత్ ఇబ్రాహీం, మరియు హజ్రత్ ఇస్మాయీల్ అలైహిముస్సలాంలు పునాదులు వేసి వాటిని సరిచేసినప్పటికి, దాని చివరి ఘట్టమంతయు హజ్రత్ ముహమ్మద్ ప్రవక్త సల్లల్లాహు అలైహివసల్లం పూర్తి చేసిరి. కావున ఇకపై ప్రళయ కాలం వరకు అదియే ఏకేశ్వరత్వపు కేంద్రముగా ఉండును. (ఇన్షా అల్లాహ్). లక్షల కొలది జనులు హజ్ యాత్రకు వెళ్ళడంను, కోటానుకోట్ల ప్రజలు ఖానా కాబా వైపు ముఖం త్రిప్పుకొని నమాజు చేయడంను నేడు మనము చూస్తూనే ఉన్నాము. ఖానా కాబా పునాదులను హజ్రత్ ముహమ్మద్ ప్రవక్త సల్లల్లాహు అలైహివసల్లం గారే పూర్తి చేసినారనుటకు ఇదియే ఒక గొప్ప నిదర్శనం.

హజ్రత్ ఇబ్రాహీం అలైహిస్సలాం మరియు హజ్రత్ ముహమ్మద్ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం గార్ల మధ్యగల మరో పోలికను గూర్చి వివరిస్తు హజ్రత్ మసీహ్ మౌఊద్ అలైహిస్సలాం ఇలా తెల్పిరి. హజ్రత్ ఇబ్రాహీం అలైహిస్సలాం జాతిలో దైవారాధనపు ఆనవాళ్ళు ఎక్కడ కనిపించేవి కావు. అంతేగాక వారి జాతి ప్రజలకు ఏ దైవగ్రంథం కూడ లేకుండెను, అదే విధముగా హజ్రత్ ముహమ్మద్ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం అవతరించిన జాతిలోని ప్రజలు కూడ దుర్మార్గంలో హద్దులు మీరి ఉండిరి. వారిలో కూడ దైవారాధనపు ఆనవాళ్ళు ఏమాత్రం లేకుండెను. ఏ దైవగ్రంధం కూడ వారి వరకు చేరుకోలేదు. కాని సంపూర్ణమైన, ప్రావీణ్యమైన, ప్రళయ కాలం వరకు కొనసాగే చివరి శాసన గ్రంధము, మరియు అన్ని అంశాలపై ఆధ్యికతను సంతరించుకున్న దైవ గ్రంధం పవిత్ర ఖుర్‌ఆన్ రూపంలో హజ్రత్ ముహమ్మద్ ప్రవక్త సల్లల్లాహుఅలైహి వసల్లంపై అవతరించినప్పుడు వారి దైవశక్తితో మృగాలతత్వం, అనాగరికంతో రోజులు గడుపుచున్న వారు నాగరిక మానవులుగా మార్పుచెంది, ధర్మంనకు ప్రపంచంపై ప్రాధాన్యత నిచ్చుటకు వాగ్దానం చేస్తు, ఆ దైవ గ్రంధపు బోధనలపై ఆచరిస్తు, మహాప్రవక్త సల్లల్లాహు అలైహివసల్లం నుండి విజ్ఞానం, వివేకంను నేర్చుకుంటు, వివిధ శాస్త్రాల, పరిసరాల పరిజ్ఞానంలో ప్రావీణ్యతను సాధించుకొంటు, ఏకేశ్వరుని ఆరాధనలో అగ్రస్థాయిలో నిలిచి ప్రపంచ మార్గదర్శకులుగా వెలుగొందినారు.

హజ్రత్ ఇబ్రాహీం అలైహిస్సలాం దు:ఆను స్వీకరించుతు అల్లాహ్ తాలా పవిత్ర ఖుర్‌ఆన్‌లో ఒక చోట ఈ విధముగా తెలిపెను: **"లఖద్ మన్నల్లాహు అలల్ మూమినీన ఇజ్ బఅస ఫీహిం రసూలన్ మిన్ అన్‌ఫుసిహిం యత్‌లూ అలైహిం ఆయాతిహీ, వయుజక్కీహిం, వయు అల్లిముహుముల్ కితాబ వల్ హిక్‌మత, వన్ కాను మిన్ ఖబ్‌లూ లఫీ జలాలిమ్ముబీన్"** (ఆలే ఇమ్రాన్ :165) విశ్వాసులలో వారి నుండే ఒక ప్రవక్తను పంపి అల్లాహ్ నిశ్చయముగా వారికి గొప్ప ఉపకారమే చేసెను. అతడు వారికి సూక్తులు చదివి వినిపించును, వారిని పవిత్రీకరించును. వారికి గ్రంథమును బోధించి వివేకమును అందించును. ఇంతకు పూర్వము వారు నిశ్చయముగా స్పష్టమైన దుర్మార్గములో నుండిరి.

కావున అల్లాహ్ తాలా ఈ విధముగా తెలుపుచున్నాడు. **"ఇజ్ బఅస ఫీహిం రసూలన్"** ఎప్పుడైతే ముసల్మానులకు ఈ సూక్తి వైపు శ్రద్ధ చూపించుచు వారిలోనే ఒక సందేశహరున్ని అవతరింప జేసెను. అనగా హజ్రత్ ముహమ్మద్ ప్రవక్త సల్లల్లాహు అలైహివసల్లం అనుచరుణలలో నడుస్తు, వారి (స.అ.సం) వలే, వారిలోని వారిగా. కావున ముసల్మానులు ప్రవక్త ఆదర్శమును అవలంబించుచు, తమ ఆధ్యాత్మిక సామర్థ్యమును పెంపొందించుకొనవలెయును. శాంతి, సామరస్యమును వ్యాపింపజేయాలి. వివేకమైన విషయాలను నేర్చుకొనుచు, ఇతరులకు నేర్పించవలెయును. కాని బాధాకరమైన విషయం ఏమిటనగా: నేడు ఈ విజ్ఞానాన్ని ముసల్మానులందరు మరచి పోయారు. మరియు నేడు మార్గదర్శకత్వంను వదిలివేసినారు. వీరు నేర్చుకోవడం లేదు. ఇతరులకు నేర్పించడం లేదు. సంపూర్ణమైన విజ్ఞానం ఉన్నా కూడ మరల అనాగరికులుగా మారిపోతున్నారు. కాని పవిత్ర ఖుర్‌ఆన్ బోధనలను, వివేకములను, ఏకేశ్వరత్వ స్థాపన గూర్చి అల్లాహ్ తాలా వాగ్దానం చేసినందున, ప్రళయ కాలం వరకు వాటిని కొనసాగించుట కొరకు, అల్లాహ్ తాలా హజ్రత్ ముహమ్మద్ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం గారి స్వచ్ఛమైన దాసునిని ఈ కాలంలో అవతరింపజేయగా, వారు ఒక జమాఅత్‌ను స్థాపించి,

EDITOR
SYED RASOOL NIYAZ
SUB EDITOR: MOHAMMAD AKBAR
Mobile. :(+91) 9948692101
e-mail :badartel001@gmail.com
website:www.akhbarbadarqadian.in
:www.alislam.org

Title Code: PUNTEL00001
The Weekly **BADAR** Qadian — బదర్ వార పత్రిక ఖాదియాన్
Distt: Gurdaspur (Pb.) INDIA Qadian - 143516
Vol.1. Thursday 18 Aug 2016 Issue No.24

MANAGER
NAWAB AHMAD
Mobile. : (+91) 94170-20616
Tel : (+91)-1872-224757
e-mail :managerbadrqnd@gmail.com
ANNUAL SUBSCRIPTION:Rs.300/-

ఆ జమాఅత్ ద్వారా ఆ లక్ష్యసాధనను నెరవేర్చుటకు త్యాగాలు చేయుదుమనే వాగ్దానమును ప్రతి ఒక్క సభ్యునితో తీసుకొనిరి. కావున అహ్మదీయులందరి బాధ్యత ఏమనగా ఆ లక్ష్యసాధనను గూర్చిన అవగాహనను పెంచుకొనుటకు, జు:మా అధ్యాయములో **"ఇతరుల"** పై వేసిన బాధ్యతలను అధ్యాయనము చేయుము. అల్లాహ్ తాలా ఉపకారములకు కృతజ్ఞులుగా మారుము. బైఅత్ వాగ్దానమును నెరవేర్చుట కొరకు సాధ్యమైనంత వరకు ప్రయత్నిస్తు, హజ్రత్ ఇబ్రాహీం మరియు హజ్రత ఇస్మాయీల్ అలైహిముస్సలాంల త్యాగముల స్ఫూర్తిని తెలుసుకొని వాటిని పూర్తిచేయువారిలో చేరవలెయును. మరియు ఖానా కాబా నిర్మాణ లక్ష్యమును పూర్తి చేయు వారిలో, మరియు ఏకేశ్వరత్వ స్థాపన కొరకు సంపూర్ణంగా ప్రయత్నించిన వారిలో, మరియు హజ్రత్ ముహమ్మద్ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఆదర్శములను అవలంభించు వారిలో చేరవలెయును. మనము ఇటు వైపు శ్రద్ధను కనబర్చినప్పుడే మనము కూడ ప్రపంచములో ఏకేశ్వరత్వంను స్థాపించు, ఖానా కాబా వైపు ప్రపంచమును మోకరిల్లింప జేయు **"ఇతరుల"** సైన్యంలో లెక్కింపబడుదుము. ఖానా కాబా వైపు మోకరిల్లింప జేయుటకు ముందు స్వయంగా ఖానా కాబా వైపు మోకరిల్లు హక్కును నెరవేర్చవలెయును. కావున మన ప్రార్థనల ప్రమాణాలను ఉన్నత స్థాయికి చేర్చవలసిన అవసరం మనలోని ప్రతి ఒక్క అహ్మదీయునిపై గలదు. మన నమాజ్‌లను సంరక్షించుకోవలసిన అవసరం మనకు ఎంతైనా గలదు. ఇది శాంతి, సామరస్యముల నిలయం. ఒకవేళ మనము ఈ నిలయం వైపు మనలను అనుసంధానం చేసుకొనదలచినచో మన ఆచరణలను తప్పకుండ సంస్కరించు కోవలయును. పరస్పరం ప్రేమాభిమానాలను పంచుకొనుటకు మనలో గల అహంకారమును అంతము చేసుకోవలయును.

అందుకే శిక్షణకు సంబంధించిన ప్రతి అంశంపై మనము దృష్టిని కేంద్రికరించి, మనలను మనమే పవిత్రీకరించు కొనుట వైపు ప్రత్యేక శ్రద్ధను కనబర్చినప్పుడే మన ఉన్నతమైన ఆచరణల వలన ప్రచార కార్యక్రమాలను నెలకొల్పువారిగా, మరియు ప్రపంచము నంతయు ఖానా కాబా వైపు మోకరిల్లింప చేయువారమగుదుము. ఎప్పటివరకైతే మనము ప్రార్థనల వాస్తవ ప్రమాణములను పాటించమో అప్పటి వరకు మనం ఖానా కాబా వైపు ముఖం త్రిప్పుట, ఖానా కాబా వైపు తిరిగి నమాజులు సల్పుట వంటివి ఏమాత్రం ప్రయోజనంను చేకూర్చలేవు. అల్లాహ్ ఆదేశాలను పాటించకుండ హజ్ యాత్రను చేయడం వలన కూడ ఎలాంటి పుణ్యము సమకూరదు.

కావున మనలోని ప్రతి ఒక్కరు గుర్తుంచుకోలసిన విషయం ఏమిటనగా: కేవలం నామ మాత్రముగా మనము నడుచుకోదలచినచో హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం అవతరించవలసిన అవసరం ఏమియు ఉండేది కాదు. మరియు అల్లాహ్ తాలా కూడ ప్రత్యేకించి **"ఇతరుల"** గూర్చి శుభవార్తను అందించవలసిన అవసరమే ఉండేది కాదు. నామ మాత్రపు పనులనగా గొర్రెలను బలి ఇవ్వడం, హజ్ యాత్రను చేయడం. నామ మాత్రపు నమాజులు ముస్లిలందరు చేయుచున్నారు, అయినను ముసల్మానుల ఆచరణల ప్రమాణాలు రోజు రోజుకు దిగజారుచున్నవి. నేడు ముసల్మానులు దౌర్జన్యమును వ్యాపింప జేయువారిగా ఉదాహరించ బడుచున్నారు. ముస్లిమేతరులకు ఇస్లాంపై అపవాదాలు మోపుటకు ధైర్యం రావడానికి గల కారణం ముసల్మానులు ఖానా కాబా వైపు ముఖం త్రిప్పి నమాజ్ సల్పినను, ఆ గృహ నిర్మాణ ఉద్దేశమును వారు మరచిపోయారు. ఖానా కాభాను శాంతి, సామరస్యాలకు చిహ్నంగా నిర్మించినప్పటికి నేడు ముసల్మానులు ముసల్మానుల తలలు నరుక్కోవడం ప్రారంభించిరి. వీరి స్థితి ఎంతవరకు దిగజారినదనగా నిన్న పండుగ రోజు కూడ ఒక వర్గము వారు మరో వర్గం వారిపై బాంబులతో దాడులు జరిపరి. ఇరు వర్గీయులు ఖానా కాబా వైపే ముఖం త్రిప్పి నమాజ్‌లు సలుపుచున్నామని వాగ్దానములు చేయుచున్నారు. ఇరు వర్గీయులు హజ్ యాత్ర యొక్క సిద్ధాంతాలను పాటించుచున్నామని తెలుపుకొనుచున్నారు. ఇరు వర్గీయులు **'లా ఇలాహ్ ఇల్లల్లాహ్ ముహమ్మదు రసూలుల్లాహ్"** ను విశ్వసించెదరు. కాని ఎప్పుడైతే మనము ఇలాంటి దారుణాలు కళ్ళతో చూసెదమో అప్పుడు ఈ పండుగ ద్వారా మనము ఎలాంటి గుణపాఠమును నేర్చుకోవాలి అని ఆలోచించాలి. కేవలం మాంసం తినడం కొరకు గొర్రెలను బలి ఇవ్వకుండ, హజ్రత్ ఇబ్రాహీం మరియు హజ్రత్ ఇస్మాయీల్ అలైహిముస్సలాములు, మరియు అందరికన్న ఘనత కల్గిన మన మహా ప్రవక్త హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం త్యాగాల స్ఫూర్తి పట్ల అవగాహనను కల్పించుకొనుచు, హజ్రత్ ముహమ్మద్ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం బలి విధానాన్ని అనుసరించాలి. అదే విధముగా బైఅత్ సమయంలో మనము నేరవేర్చుతామని ప్రతిజ్ఞ చేసినట్లు మహా ప్రవక్త (స.అ.సం) తెచ్చిన బోధనలను ఆచరించి చూపుట వైపు, మరియు ఖుర్‌ఆన్ ఆదేశాలను శిరసా వహించుట వైపు, ప్రత్యేక శ్రద్ధను కనబర్చవలెను. పవిత్ర ఖుర్‌ఆన్ గ్రంథమును ఆచరించినప్పుడే ఖుర్‌ఆన్ గ్రంథము పఠన హక్కును నెరవేర్చిన వారమగుదుము. అప్పుడే మనము అల్లాహ్ తాలా పరిశుద్ధపరిచిన వారిలో లెక్కించబడుదుము. అంతేగాక మన హృదయాలను పరిశుద్ధింప జేసుకొనుటకు ముందుగా మనము అల్లాహ్ వైపు అడుగులు వేయవలెను. అప్పుడే మనలో, ఇతరులలో ఒక ప్రత్యేక భేధము కనిపించును.


ధార్మికము కొరకు కొన్ని సందర్భాలలో తమ వారిని కూడ త్యాగము చేయవలసి ఉండును. బంధువులను కూడ త్యాగము చేయవలసి ఉండును. ఈ త్యాగాన్ని హజ్రత్ ఇబ్రాహీం అలైహిస్సలాంనకు కూడ చేయవలసి వచ్చినది. కాని హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం తెల్పినట్లు హజ్రత్ ఇబ్రాహీం అలైహిస్సలాంను మించి హజ్రత్ ముహమ్మద్ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఈ త్యాగాలను చేసిరి. మక్కాలోని ప్రతి గృహముతో వారికి ఒక అనుబంధము ఉండేది. కాని ప్రవక్తగా ప్రకటన చేసిన తరువాత, ఏకేశ్వరత్వపు స్థాపనకు స్వాగతించగా అందరు వారి (స.అ.సం) తో సంబంధమును వీడిరి. ఏ సంబంధము సహాయంను అందించలేదు. వారిపై చేయని దౌర్జన్యం లేదు. అయినను మీరు ఎన్ని ఆశలు కల్పించిన కూడ ఏకేశ్వరత్వపు స్థాపనలో నేను ఏనాడు వెనుకంజ వేయలేను అనే ప్రకటించడం జరిగినది. అంతేగాక ఒక వేళ మీరు నా కుడి చేతిలో సూర్యున్ని, ఎడమ చేతిలో చంద్రున్ని పెట్టిన కూడ నేను ఖానా కాబా నిర్మాణం యొక్క ఉద్దేశము కొరకు త్యాగాలను చేస్తునే ఉంటాను అని తెలిపిరి. (సీరతున్నబియ్యాహ్ ఇబ్నె హష్షామ్, పుట 201 తలబ్ అబీ తాలిబ్ ఇలర్రసూలి సల్లల్లాహు అలైహి వసల్లం.........దారుల్ కుతుబ్, అల్ ఇల్‌మియ్యాహ్ బేరూత్ 2001). ఖానా కాబా కొరకు ఉపయోగించిన రాళ్ళలో ఎలాంటి ప్రాముఖ్యత లేకున్నను, ఆ గృహానికి చాలా ఉన్నతమైన స్థానము గలదు. ఎందుకనగా అది ఏకేశ్వరత్వంనకు ఒక అరుదైన చిహ్నం.

కావున మహా ప్రవక్త సల్లల్లాహు అలైహివసల్లం తమ త్యాగాలను ఉన్నతమైన శిఖరానికి చేర్చినందు వలన వారి అనుచరులు కూడా ఆ లక్ష్యాన్ని సాధించుటకై కేవలం సాధారణమైన త్యాగాలనే గాకుండ లెక్కించ లేనన్ని త్యాగాలను చేసి చూపిరి. మనము **"ఇతరుల"** సమాజంలో చేరినందున మనము కూడ ఆ త్యాగాలను స్మరించుకోవలెను. ధర్మమునకు ప్రపంచముపై ప్రాధాన్యతనిస్తు బంధాలన్నింటికి ద్వితీయ స్థానమును కల్పించవలెను.

హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారి సమాజంపై అల్లాహ్ తాలా అనుగ్రహం ఎంతగా ఉన్నదనగా అన్ని రకాల త్యాగాలు చేయుటకు సిద్ధంగానున్న, ప్రాణాలను కూడ త్యాగము చేయు అనేకులను ప్రసాధించడం జరిగినది. రానున్న సంతతివారు కూడ ఈ త్యాగాలను కొనసాగించెదరు. రెండు రోజుల క్రితమే అల్ ఫజల్ నూతన సంచికలో ఒక అరబ్‌కు చెందిన అహ్మదీయుని ప్రస్థావన ప్రచురించబడినది. అతను అహ్మదీయ్యత్ స్వకరించినందున అతని తండ్రి ఇంటి నుండి వెళ్ళగొట్టెను. అతనికి జైలు శిక్షలాంటి జీవితమును గడపవలసి వచ్చినది. ఉద్యోగం పోయినది. సైన్యంలో ఉండేవాడు. అతనికి కోర్టు మార్షలును ఎదుర్కొనవలసి వచ్చినది. ఎన్నో ఇబ్బందులకు గురి చేసినారు. తల్లి కోపగించుకున్నా కూడ విశ్వాసంపైనే నిలబడి యున్నాడు. ప్రపంచములో ఇలాంటి ఇబ్బందులకు గురి అవుచున్న వ్యక్తుల ఉదాహరణలు ఒకరిద్దరు కాకుండ వందల సంఖ్యలలో గలవు. ఎప్పుడైతే మనము ఆ త్యాగాల ప్రమాణాలపై నిలబడి ఉంటామో అప్పుడే మనము ఆ ఖానా కాబా యొక్క నిర్మాణ లక్ష్యాన్ని సరైన భావంతో నెరవేర్చిన వారమగుదుము. ఆ త్యాగాలను కొనసాగింప జేసినప్పుడే మనము వాస్తవమైన పండుగను జరుపుకొనిన వారమగుదుము.

కావున మన సంతానానికి కూడ ఈ పండుగల వెనుక గల ఆంతర్యాన్ని తెలుపే ప్రయత్నం చేయాలి. వారిని కూడ స్వయంగా మరియు కుంటుంబపరమైన త్యాగాలకు అనుగుణంగా అనుక్షణం సిద్ధంగా ఉండునట్లు తీర్చిదిద్దాలి. ఒకవేళ ఈ త్యాగాల పరంపరను మనము మన సంతానంలో కొనసాగించక పోయినచో, మనము కూడ ఈ విషయంలో సోమరి తనంను ప్రదర్శించినచో అల్లాహ్ బహుమానాల నుండి మనము దూరం గావించబడుదుము. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం మరల ఇలా తెల్పిరి: వంశీయులు బంధువులందరు హజ్రత్ ఇబ్రాహీం అలైహిస్సలాంను వీడినప్పుడు హజ్రత్ ఇబ్రాహీం అలైహిస్సలాం ఒంటరిగానే ఉన్నారా? లేదు. వారికి ఆకాశంలోని నక్షత్రముల వలే అసంఖ్యాకమైన సంతానాన్ని ప్రసాధించడమైనది. అదే విధముగా హజ్రత్ ముహమ్మద్ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం గారు ఒంటరి గానే ఉన్నారా? కాదు. వారి (స.అ.సం) నకు కూడ నక్షత్రముల వలే పెద్దమొత్తంలో, అసంఖ్యాకమైన విశ్వాసం గలవారు, ప్రాణత్యాగం చేయువారు, అన్ని రకాల త్యాగాలకు సంసిద్ధత తెలుపు అనుచర సమాజంను వారికి ప్రసాదించెను. అంతేగాకా వారి హృదయం ఏకేశ్వరత్వపు తేజస్సుతో వెలుగొందుచుండగా ప్రపంచపు ఒక భాగం వారి తేజస్సు నుండి ప్రయోజనం పొందెను. వారు చేరుకున్న ప్రదేశమంతయు వారి తేజస్సుతో నిండిపోయినది. కావున నేడు మనము వారి త్యాగములను జ్ఞప్తిచేసుకోవలెను.

(ఇంకా వుంది)




Printed & Published by: Jameel Ahmed Nasir on behalf of Nigran Board of Badar. Name of Owner: Nigran Board of Badar. And printed at Fazle-Umar Printing Press. Harchowal Road, Qadian, Distt. Gurdaspur-143516, Punjab. And published at office of the Weekly Badar Mohallah - Ahmadiyya, Qadian Distt. Gsp-143516, Punjab. India. Editor:Syed Rasool Niyaz